

సాహసం అనేది లేకుండా మనిషి ఇంకా ఏ ఇతర సద్గుణాలనీ ఆచరణలోకి తెచ్చుకోలేడు

- ఇందిరా గాంధీ


REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 | సంచిక : 86 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (20-03-2022) | పేజీలు : 8


## వైసీపీ ఓటమి ఖాయం

### నాదెండ్ల మనోహర్



**అమరావతి, (జనస్వరం) :** రాజకీయాల్లో మనం దరం గౌరవించాల్సింది ప్రజాస్వామ్యాన్ని. ప్రజాస్వామ్యాన్ని కాలరాసే విధంగా వైసీపీ పాలన సాగుతోంది. అధికారంలో ఉన్నాం ఏం మాట్లాడినా, ఏం చేసినా చెల్లిపోతుంది అనుకుంటే పొరపాటే. త్వరలో సార్వత్రిక ఎన్నికలు రాబోతున్నాయి. ఆ ఎన్నికల్లో ప్రజలే తమ ఓటుతో బుద్ధి చెబుతారు. వైసీపీ ప్రభుత్వం కచ్చితంగా మళ్లీ అధికారంలోకి రాదు. ఫలితాలు ఆ పార్టీకి వ్యతిరేకంగా ఉండేది ఖాయం.

**మీ అహంకారానికి అదే నిదర్శనం**

కాకినాడ శాసనసభ్యుడు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మీడియాతో మాట్లాడింది చూశాను. ఆయన మాటలు చాలా ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. ఇంత అహంకారం ఎక్కడ నుంచి వచ్చిందో అర్థం కావడం లేదు. ఆయన పెద్దఎత్తున ప్రగల్బాలు పలుకుతున్నారు. మా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ని వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారు. గతంలో కూడా అనవసరంగా ఇలాంటి సమస్యలే సృష్టించారు. మా నాయకత్వాన్ని చులకన చేసే విధంగా మాట్లాడితే సహించేది లేదు. మీరు ఒక శాసనసభ్యుడిగా సమయం వృధా చేసుకోకుండా.. కాకినాడ అభివృద్ధిపై దృష్టి పెట్టండి. పేదలకు ఇస్తామన్న ఇళ్ల పట్టాలపై మాట్లాడండి. డంపింగ్ యార్డుల్లా మారిన మత్స్యకార గ్రామాల గురించి మాట్లాడండి. పర్యావరణానికి జరుగుతున్న నష్టంపై మాట్లాడండి. బలవంతంగా చెత్త పన్ను వసూలు చేయడానికి బ్యానర్లు కట్టుకొని తిరిగారే... అదే మీ అహంకారానికి నిదర్శనం.

**శశిధర్ చేతిలో ద్వారంపూడి ఓటమి తప్పదు**

ప్రజాస్వామ్యంలో అంతిమ తీర్పు ప్రజలదే. ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న


మిగతా 4లో..


## జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా రాయపాటి అరుణ

**అమరావతి, (జనస్వరం) :** జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా రాయపాటి అరుణను నియమిస్తూ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలిచ్చారు. అరుణ ప్రకాశం జిల్లా



ఒంగోలు నగరానికి చెందిన వారు. ప్రస్తుతం ఆమె ప్రకాశం జిల్లా కమిటీ లో సంయుక్త కార్యదర్శిగా ఉన్నారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఆమె పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్తున్నారు. సమస్యలపై స్పందించే విధానం, విమర్శలకు ధీటుగా సమాధానమిచ్చే వాక్పటిమను గమనించి పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాష్ట్ర అధికార ప్రతినిధి బాధ్యతలను అరుణకు అప్పగించారు.

## జనసేన అధికార ప్రతినిధి పబ్లిక్ పాలసీ విశ్లేషకుడిగా బుర్రా నాగ త్రినాధ్



**అమరావతి, (జనస్వరం) :** పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్న బుర్రా నాగ త్రినాధ్‌ను రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రజా విధానాల విశ్లేషకుడుగా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నియమించారు. విశాఖ నగర వాసి అయిన తినాధ్ ఉన్నత విద్యావంతుడు. తెలుగు, ఇంగ్లీష్ భాషలలో ప్రవీణుడు. యువజన నాయకుడిగా కామన్ వెల్త్ యువజన మండలిలో డిప్యూటీ హెడ్‌గా పని చేస్తూ 53 దేశాలకు సేవలు అందించారు. ముఖ్యంగా పబ్లిక్ పాలసీ నేపథ్యంలో సుమారు అయిదు వేల గ్రామాలలో పర్యటించారు. అనేక జాతీయ, అంతర్జాతీయ కార్యకలాపాలలో క్రియాశీ లకంగా పని చేశారు. అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలోని 'జనసేన యువ నాయకత్వం' విభాగంలో మూడేళ్ళుగా బుర్రా త్రినాధ్ తర్ఫీదు పొందారు. ఈ విభాగం శిక్షణ కార్యక్రమం సంపూర్ణం గా పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కొనసాగుతుంది. త్రినాధ్‌కు పవన్ కళ్యాణ్ శుభాభినందనలు తెలిపారు.





# ప్రజా ప్రభుత్వాన్ని స్థాపిస్తాం..

భవిష్యత్తు కార్యచరణ ఓ వైపు.. అధికార పార్టీపై మాటల దాడి మరోవైపు.. వ్యక్తిగత విమర్శలు చేసే వారిపై మాటల దాడి చేస్తునే జనసైనికులకు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలను ప్రజల్లోకి ఎలా తీసుకు వెళ్లాలో జనసేన నాయకులకు, జనసైనికులకు దిశానిర్దేశం చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు దారి చూపారు. అందరు సమయస్ఫూర్తితో ముందుకు ప్రయాణాన్ని సాగించాలనుకుంటూనే.. ప్రధాన పార్టీలతో పొత్తుల గురించి స్పష్టతనిస్తూ.. తనదైన శైలిలో జనసైనికుల్లో ఉత్సహాన్ని నింపారు. జనసేన పార్టీ 9వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తాడేపల్లి మండలం మంగళగిరి సమీపంలో ఇప్పటం అనే గ్రామంలో నిర్వహించిన సభలో అధ్యంతం అసక్తికరమైన ప్రసంగంతో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అకట్టుకున్నారు.

- వైసీపీ వ్యతిరేక ఓటును చీల్చే ప్రసక్తే లేదు
- బీజేపీ అగ్రనాయకత్వం రోడ్ మ్యాప్ ఇస్తానంది
- అధికార మదంతో కొట్టుకుంటున్న వైసీపీ మహిషాన్ని కొమ్ములు విరగ్గొట్టి కూర్చోబెడతాం
- చిత్తశుద్ధితో యుద్ధానికి సిద్దామవుద్దాం
- రాష్ట్ర భవిష్యత్తు కోసం అవసరం అయితే పొత్తులు గురించి అలోచిస్తాం
- రాష్ట్ర బాధ్యత స్వీకరిస్తున్నాం
- ఏపీని అప్పుల్లేని రాష్ట్రంగా మార్చడమే జనసేన లక్ష్యం
- తెల్లకార్డుదారులకు ఇళ్ల నిర్మాణానికి ఉచిత ఇసుక
- ప్రతిభ ఉన్నవారి అర్థిక ప్రగతి కోసం రూ.10 లక్షలు
- వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం
- నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి కృషి
- సీపీఎస్ విధానం రద్దు.. పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ
- ఆవిర్భావ సభలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్

# ఓ ప్రజాస్వామ్యమా.. నీ పయనం ఎటు???



## ఎడిటోరియల్

ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యదేశంగా వినుతికెక్కిన భారతదేశంలో ప్రజాస్వామ్యమనే మాట పాలకులకు వినరాని మాట అయింది. సమాజంలోని పౌరులంతా స్వేచ్ఛ, సమానత్వాలతో జీవించడానికి అనువైన సంవిధానంగా ప్రజాస్వామ్యాన్ని పరిగణిస్తారు. ఇది కేవలం ఒక భావనే తప్ప ఆచరణలో నిరూపితమైన సత్యం కాదు. అయినప్పటికీ ప్రజాస్వామ్యం గురించి అటు పాలకులు, ఇటు పాలితులు మాట్లాడుతుంటారు. న్యాయమైన, స్వచ్ఛమైన, నీతివంతమైన పాలన ప్రజాస్వామ్యం కల్పించదు. కానీ చట్టపరమైన హామీ ఇస్తుందనే భావనతో ప్రజాస్వామ్యం అభిలషణీయమైన వ్యవస్థగా భావిస్తున్నారు. అందువల్లనే ప్రజాస్వామ్యం గురించి, ప్రజాతంత్ర వ్యవస్థల గురించి నొక్కి చెబుతుంటారు. ప్రజాస్వామ్యం కన్నా అత్యున్నతమైన వ్యవస్థ సోషలిజం (సామ్యవాదం). సామ్యవాదం ఒక సుదూర స్వప్నం, ఆచరణసాధ్యం కాని ఆదర్శం అనే భావన పాతుకుపోయింది. కనుక కనీసం ప్రజాస్వామ్యం ఉంటే చాలని సర్దుకుపోయే ధోరణికి ఆమోదం లభించింది. అయితే ఇది కూడా మంట గలిసే రోజులు దాపురించాయి.

**స్వేచ్ఛావాణిజ్యకర్తల సిద్ధాంతం :**

తొలుదొలుత స్వేచ్ఛా వాణిజ్యకర్తలే ప్రజాస్వామ్యం గురించి పలికారు. ఎల్లలు లేని వాణిజ్య స్వేచ్ఛను ఆశించిన బూర్జువాల కోరికనే ప్రజాస్వామ్యం. స్వేచ్ఛ, సమానత్వం అనే మాటల వెనుక అంతులేని వాణిజ్య దాహం దాగివుంది. తాము కోరుకునే విశృంఖల వాణిజ్య సరళికి ఆమోదం లభించడం కోసమే సమానత్వం అనే మాటని జోడించారు. సమాజంలో అందరూ స్వేచ్ఛగా మసలుకునే వెసులుబాటు కావాలన్నారు. అందరికీ స్వేచ్ఛ అన్నది అభిలషణీయం. వినసొంపైన పదబంధం. అయితే సంపన్నులకీ, పేదలకీ ఒకేరకమైన స్వేచ్ఛ ఉంటుందా. ఉంటుందని నమ్మబలుకుతారు స్వేచ్ఛా సిద్ధాంతకర్తలు. ఎందుకంటే వారు 'పెట్టుబడి' స్వేచ్ఛా ప్రవాహానికి అనువైన మేధావులు. మరో మాటలో చెప్పాలంటే మార్కెట్ల సానుకూల ఆర్థికవేత్తలు. ఆస్తిహక్కు, సంపాదించే హక్కు, సంపదల్ని పోగు చేసే హక్కు వారికి అసలు సిసలు స్వేచ్ఛలుగా కనిపించాయి. ఆ స్వేచ్ఛకు జనుల ఆమోదం లభించాలన్న వ్యూహమే ప్రజాస్వామ్య సిద్ధాంతానికి మూలం.

**స్వేచ్ఛ ఎక్కడ? సమానత్వం జాడేది? :**

తన పంటని ఎక్కడయినా అమ్ముకునే స్వేచ్ఛ వంద ఎకరాల భూస్వామికీ, రెండు ఎకరాల సన్నకారు రైతుకూ ఒకేవిధంగా ఉంటుందనే మాట వినటానికి బాగుంటుంది. కానీ తన పల్లె పొలిమేరని దాటి పంటని తరలించే స్థోమత లేని రైతులకు దళారీలే దిక్కవుతారు. సకల వసతులున్న భూస్వామికే తప్ప రైతుకు వాణిజ్య స్వేచ్ఛ ఓ ఎండమావి. అలాగే రాయితీలతో, పలురకాల ఆకర్షణలతో వినియోగదారులని ఆకట్టుకునే మాల్స్ మాంత్రికుల ముందు చిల్లరకొట్లు గిరాకీ లేక చతికిలపడటం తెలిసిందే. చిల్లరకొట్టు యజమానికీ, మాల్స్ పెట్టుబడిదారునికీ ఒకేవిధమైన వాణిజ్యస్వేచ్ఛ ఉండటం మన ప్రజాస్వామ్య వ్యవస్థలోని సుగుణం అని చెబుతారు. అయితే అంతిమంగా బడా పెట్టుబడిదారుల స్వేచ్ఛ సామాన్యుల స్వాతంత్ర్యాన్ని, ఎంపిక స్వేచ్ఛనీ హరిస్తుంది. వాణిజ్య స్వేచ్ఛ కోసమే ప్రవచించిన ప్రజాస్వామ్యం ఏకస్వామ్యానికి దారితీసి, అది ఆర్థికవ్యవస్థనే కాదు రాజకీయ వ్యవస్థల్నీ గుప్పిట్లో పెట్టుకొని ఆడిస్తున్నది. దరిమిలా ప్రజాస్వామ్యం ఏ రూపం తీసుకున్నదో గత అయిదారేండ్ల పరిణామాలు స్పష్టంగా చెబుతున్నాయి. తెలిసిందే. చిల్లరకొట్టు యజమానికీ, మాల్స్ పెట్టుబడిదారునికీ ఒకేవిధమైన వాణిజ్యస్వేచ్ఛ ఉండటం మన ప్రజాస్వామ్య వ్యవస్థలోని సుగుణం అని చెబుతారు. అయితే అంతిమంగా బడా పెట్టుబడిదారుల స్వేచ్ఛ సామాన్యుల స్వాతంత్ర్యాన్ని, ఎంపిక స్వేచ్ఛనీ హరిస్తుంది. వాణిజ్య స్వేచ్ఛ కోసమే ప్రవచించిన ప్రజాస్వామ్యం ఏకస్వామ్యానికి దారితీసి, అది ఆర్థికవ్యవస్థనే కాదు రాజకీయ వ్యవస్థల్నీ గుప్పిట్లో పెట్టుకొని ఆడిస్తున్నది. దరిమిలా ప్రజాస్వామ్యం ఏ రూపం తీసుకున్నదో గత అయిదారేండ్ల పరిణామాలు స్పష్టంగా చెబుతున్నాయి.

**మౌలిక సూత్రాలకు తిలోదకాలు :**

ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకొనే ప్రభుత్వ విధానాన్ని ప్రజాస్వామ్యం అన్నారు అబ్రహం లింకన్. కానీ ప్రజల చేత ఎన్నికయిన ప్రభుత్వాలు చివరకు ప్రజాస్వామ్యాన్ని అనేకరూపాల అపహాస్యం పాల్జేస్తున్నాయి. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికయిన కేరళలోని కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని 1959లో నెహ్రూ ప్రభుత్వం ఏకపక్షంగా రద్దు చేయడంతో మొదలయిన దాడి.. అక్కడితో ఆగలేదు. ఆర్టికల్ 356 దుర్వినియోగానికి సంబంధించిన ఉదంతాలు అనేకం. ఫిరాయింపుల చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ బీజేపీ తమది సైతం కాంగ్రెస్ తరహా రాజకీయమని రుజువు చేసుకుంది. గత రెండేండ్లలో కర్నాటక, మధ్యప్రదేశ్‌లలో ఫిరాయింపుల్ని ప్రోత్సహించి, అక్కడి ప్రభుత్వాల్ని పడగొట్టడం తెలిసిందే. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాల్ని కూలదోయడం సమంజసం కాదని రాజ్యాంగానికి కట్టుబడి నడుచుకునే పార్టీ భావించాలి. కానీ ఎక్కడికక్కడ తమ అధికారాన్ని సుస్థిరం చేసుకోవాలని తలపోస్తున్నందున ప్రజలు ఎన్నుకొన్న ప్రభుత్వాల్ని పడగొట్టేందుకు బిడియపడటం లేదు.

**ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎన్నికలు**

సర్వసత్తాక భారత రాజ్యాంగం, చట్టం ఇచ్చిన వెసులుబాటుతోనే ఆయా పార్టీలు అధికారంలోకి వస్తున్నాయి. అధికారం చేపట్టాక ప్రజాస్వామ్య సూత్రాల్ని విస్మరిస్తున్నాయి. ప్రజాతంత్ర పద్ధతుల్లో నడుచుకోవాల్సిన వ్యవస్థలపై దాడి చేస్తున్నాయి. కాంగ్రెస్, బీజేపీలే గాక అనేక ప్రాంతీయ పార్టీలు ఇదే ధోరణితో వ్యవహరించడం గమనార్హం. మెజారిటీ సీట్లతో అధికారంలోకి వచ్చాక సకల సంస్థలనూ గుప్పిట్లో పెట్టుకుంటారు. తమ మాటకు తిరుగుండరాదన్న ధోరణితో వ్యవహరించడం రివాజయింది. ప్రత్యామ్నాయ ఆలోచనలకు తావుండరాదన్న ధోరణి ప్రజాస్వామ్యానికి విఘాతం. చరిత్రని సైతం వక్రీకరించడాన్ని ఇందులో భాగంగా చూడాలి. ప్రజాస్వామ్యాన్ని పరిహసిస్తూ సామాజిక వ్యవస్థని మధ్యయుగాల కాలానికి నడిపించే ఈ కుతంత్రం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నియిన ప్రభుత్వం చేపట్టడమే విరోధాభాస. ధోరణితో వ్యవహరించడం రివాజయింది. ప్రత్యామ్నాయ ఆలోచనలకు తావుండరాదన్న ధోరణి ప్రజాస్వామ్యానికి విఘాతం. చరిత్రని సైతం వక్రీకరించడాన్ని ఇందులో భాగంగా చూడాలి. ప్రజాస్వామ్యాన్ని పరిహసిస్తూ సామాజిక వ్యవస్థని మధ్యయుగాల కాలానికి నడిపించే ఈ కుతంత్రం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నియిన ప్రభుత్వం చేపట్టడమే విరోధాభాస.

**ఏకపక్ష ధోరణి :**

మన దేశంలో ప్రభువులు పోయినా ప్రభుస్వామ్యం పోలేదు. ప్రజాతంత్ర వ్యవస్థలో ప్రజల తరఫున అధికారం చేపట్టిన వారు ప్రజలకు బద్ధులయి ఉండాలి. అందుకు విరుద్ధంగా అపరిమితమైన అధికారం చెలాయిస్తూ తాము తలచిందే జరగాలన్నట్టుగా రాజుల్లా వ్యవహరిస్తున్నారు. రాజరికంలో మాదిరిగా ఏకపక్ష నిర్ణయాలతో ప్రజల్ని నానాయాతనలు పెడుతున్నారు. బద్ధులయి ఉండాలి. అందుకు విరుద్ధంగా అపరిమితమైన అధికారం చెలాయిస్తూ తాము తలచిందే జరగాలన్నట్టుగా రాజుల్లా వ్యవహరిస్తున్నారు. రాజరికంలో మాదిరిగా ఏకపక్ష నిర్ణయాలతో ప్రజల్ని నానాయాతనలు పెడుతున్నారు. ప్రజాస్వామ్యం అంటే ఏమాత్రం గౌరవం లేని పాలకపార్టీల వ్యవహారసరళితో చదువుకున్నవారు విసిగెత్తిపోయారు. రాజకీయ వ్యవస్థ మీద విశ్వసనీయత కోల్పోయిన నేపథ్యంలో ఓటింగ్ శాతం తగ్గిపోతున్నది. అయితే కడుపు కాలినవారు, సమస్యలతో అల్లాడేవారు ప్రభుత్వాల్ని నిలదీస్తారు. తమ బతుకులతో చెలగాటమాడే పార్టీల, ప్రభుత్వాల దుర్మార్గాలపై గళం విప్పుతారు.

**ఏది ప్రత్యామ్నాయం? :**

ప్రభుత్వాలు రాన్రాను నిరంకుశంగా వ్యవహరించడం ఒక్క రోజులో జరిగిన పరిణామం కాదు. అభివృద్ధి పేరుతో ఉదారవాద ఆర్థిక విధానాల్ని ఆమోదించడం, విశృంఖల వాణిజ్యానికి కార్పోరేట్లకు ద్వారాలు తెరవడం, ఫలితంగా క్రమేణా ప్రజాస్వామ్యం హరించుకుపోయింది. గ్లోబలైజేషన్ ప్రకంపనలు ఎంతటి విషపూరిత ఫలితాలనిస్తాయో, ప్రజల గొంతుకల్ని ఉత్తరించే దారుణాలకు ఒడిగడతాయో మొదటి నుంచీ ఈ దేశంలో కమ్యూనిస్టులు హెచ్చరిస్తున్నారు. తమ స్వరాలకు, గళాలకు చోటు నివ్వని మీడియాని పట్టించుకోకుండా ప్రజల్ని చైతన్యపరిచే కర్తవ్యంలో నిమగ్నమై ఉన్నారు. కానీ ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టులకు బలం చాలదంటూ, వారిని ఆమోదించే ప్రజల్ని సైతం వారికి దూరం చేసే ధూర్తత్వం చెలామణీ అవుతున్నది. ప్రజల కోసం రాస్తున్నామని చెప్పే కవులు, గాయకులు సైతం ఈ అబద్ధాల వ్యూహాల్లో చిక్కుపడి పాలకవర్గాలతో గొంతు కలపడం మన కాలపు విషాదం. అయినప్పటికీ కాలం నిశ్చలంగా ఉండిపోదు. తమ ఓట్లతో అధికారంలోకి వచ్చి తమ బతుకుల్ని బలిపెట్టే ప్రజాస్వామ్య హంతక ధోరణుల్ని ప్రజలు క్షమించరు. దేశవ్యాప్తంగా ఎక్కడికక్కడ గళమెత్తి వీధుల్లోకి వచ్చే సమూహాలు ఈ విషయాన్నే చెబుతున్నాయి. నామమాత్రమైన ప్రజాస్వామ్యాన్ని సైతం కబళించే పాలకుల క్రౌర్యాన్ని ప్రశ్నిస్తున్నాయి. ఈ ప్రశ్నలకి వెన్నుదన్నుగా నిలిచి ప్రత్యామ్నాయంగా నిలబడే వీరుల కోసం కాలం కలగంటున్నది. ఆ కలని నెరవేర్చే వీరులు ప్రజల్లోంచే వస్తారు. ప్రజలే చరిత్ర నిర్మాతలనే సత్యాన్ని రుజువు చేస్తారు. ఈ రుజువర్తనకు మార్గం సుగమం చేయడం, నిజమైన ప్రజాస్వామ్య ప్రేమికుల, ప్రజాపక్షం నిలిచే వ్యక్తుల, సంఘాల కర్తవ్యం. పాలకవర్గాలతో గొంతు కలపడం మన కాలపు విషాదం. అయినప్పటికీ కాలం నిశ్చలంగా ఉండిపోదు. తమ ఓటతో అధికారంలోకి వచ్చి తమ బతుకుల్ని బలిపెట్టే ప్రజాస్వామ్య హంతక ధోరణుల్ని ప్రజలు క్షమించరు. దేశవ్యాప్తంగా ఎక్కడికక్కడ గళమెత్తి వీధుల్లోకి వచ్చే సమూహాలు ఈ విషయాన్నే చెబుతున్నాయి. నామమాత్రమైన ప్రజాస్వామ్యాన్ని సైతం కబళించే పాలకుల క్రౌర్యాన్ని ప్రశ్నిస్తున్నాయి. ఈ ప్రశ్నలకి వెన్నుదన్నుగా నిలిచి ప్రత్యామ్నాయంగా నిలబడే వీరుల కోసం కాలం కలగంటున్నది. ఆ కలని నెరవేర్చే వీరులు ప్రజల్లోంచే వస్తారు. ప్రజలే చరిత్ర నిర్మాతలనే సత్యాన్ని రుజువు చేస్తారు. ఈ రుజువర్తనకు మార్గం సుగమం చేయడం, నిజమైన ప్రజాస్వామ్య ప్రేమికుల, ప్రజాపక్షం నిలిచే వ్యక్తుల, సంఘాల కర్తవ్యం.

**అవినీతి ఆకాశానికి తాకింది పారదర్శకత పాతాళానికి చేరింది :**

సంస్థ సర్వే కోసం ఏసియాలోని 17 దేశాల్లో 20,000 మంది ప్రజల అభిప్రాయాలు తీసుకున్నామని వివరించింది. ఇండియాలో లంచగొండితనం ఓ పెద్ద సమస్య అని, ప్రతి నలుగురిలో ముగ్గురు (75శాతం) నమ్ముతున్నారనీ, ప్రతి ఐదుగురిలో ఒకరు (22శాతం) లంచం ఇచ్చి ప్రభుత్వ సంబంధ పనులు చేయించుకుంటున్నారనీ సర్వేలో తేలింది. అవినీతిలో ఇండియా 39శాతం, తరువాత 37శాతంతో కాంబోడియా, 30శాతంతో ఇండొనేషియా ఉన్నాయి. అతి తక్కువ లంచగొండితనం ఉన్న దేశాల్లో 2శాతంతో జపాన్, 10శాతంతో దక్షిణ కొరియా, 12 శాతంతో నేపాల్ ఉన్నాయి. అవినీతి అధికారులను పట్టుకొని, దర్యాప్తు చేసి వెంటనే శిక్ష పడేలా కఠిన చర్యలు, నియమ నిబంధనలు చేపడితే లంచగొండితనం తగ్గుతుందని సూచిస్తున్నారు. సంస్థ సర్వే ప్రకారం కరెప్షన్ పర్సెప్షన్ ఇండెక్స్ జాబితాలో 180దేశాల్లో భారత్ 80వ స్థానంలో ఉన్నదని తేలింది. ఇండియాలో అవినీతి చెదలును అదుపు చేయడానికి ప్రతి ఒక్క బాధ్యతగల భారతీయుడు సహకరించాలని, అవినీతిపరులను సత్వరమే కఠినంగా శిక్షించాలని, ప్రభుత్వ కార్యాలయాలు స్వచ్ఛంధ సేవా కేంద్రాలుగా రూపాంతరం చెంది సామాన్యుల పక్షపాతిగా మారాలని ఆశిద్దాం. లంచగొండితనమనే భూతాన్ని పొలిమేరలు దాటేదాకా తరిమేద్దాం.

అధికారాన్ని నిలబెట్టుకోడానికి చాలా దేశాలలో రాజకీయ నాయకులు ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే విధానాలను అనుసరిస్తున్నారని ప్రొఫెసర్ టామ్ గిన్స్‌బర్గ్ చెప్పారు. రాజ్యాంగ సవరణలు చేయడం, ప్రభుత్వంలోని ఇతర విభాగాలలో జోక్యం చేసుకోవడం, బ్యూరోక్రసీని తన నియంత్రణలో పెట్టుకోవడం, పత్రికా స్వేచ్ఛకు అంతరాయం కలిగించడం, ఎన్నికలను ప్రభావితం చేయడం వంటివి వీటిలో కొన్ని.

**"ఓ ఓటరా... ప్రజాస్వామ్యంలో నీకున్న హక్కుని వినియోగించుకో. పోరాడు. అవసరం అయితే తిరగబడు. మౌనంగా మాత్రం ఉండకు.."**

written By
చంద్రశేఖర్
ట్విట్టర్ ఐడి : @chandrasekarJSP

# ప్రజా ప్రభుత్వాన్ని స్థాపిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

**అమరావతి, (జనస్వరం) :** అధికార మదంతో కొట్టుకుంటున్న వైసీపీ మహిషానికి కొమ్ములు విరగ్గొట్టి కింద కూర్చోబెడతామని, వైసీపీని గద్దెదించి జనసేన పార్టీని అధికారంలోకి తీసుకువస్తామని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై చిత్తశుద్ధితో యుద్ధం చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. అందుకోసం బీజేపీ అగ్రనాయకత్వం రోడ్ మ్యాప్ ఇస్తానందనీ, అది ఇస్తే ఈ ప్రభుత్వాన్ని కూల్చేందుకు పని చేస్తామని తెలిపారు. రోడ్ మ్యాప్ కోసం ఎదురు చూస్తున్నామనీ, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అధికారంలోకి రావడమే జనసేన పార్టీ లక్ష్యం... ఉద్దేశ్యమని అన్నారు. వైసీపీ వ్యతిరేక ఓటును చీల్చే ప్రసక్తే లేదనీ, రాష్ట్ర భవిష్యత్తు కోసం అవసరం అయితే పొత్తుల గురించి ఎన్నికల సమయంలో ఆలోచిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాధ్యతను పవన్ కళ్యాణ్ స్వీకరిస్తాడన్నారు. ఆత్మగౌరవానికీ, ఆధిపత్య అహంకారానికి మధ్య జరుగుతున్న పోరులో జనసేన పార్టీ విజయం సాధించడం ఖాయమన్నారు. అమరావతి, మంగళగిరి నియోజకవర్గం పరిధిలోని ఇప్పటం గ్రామంలో జరిగిన జనసేన పార్టీ 9వ ఆవిర్భావసభలో ఆశేష జనవాహినిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ లోకహితం కోరుకునే గో బ్రాహ్మణులకు, అల్లా చల్లని చూపు అందరి మీద ప్రసరించాలని ప్రార్థించే ఇస్లాం మత పెద్దలకు, నిరంతరం ఏసు ప్రభు త్యాగాలను ప్రపంచానికి తెలియపర్చే క్రైస్తవ మత గురువులకు, సర్వజన హితం కోరే బౌద్ద సన్యాసులకు, లోక సౌభాగ్యాన్ని ఆకాంక్షించే సిక్కు జైన మత గురువులకు, లోక కళ్యాణం కోసం నిరంతరం రామ కోటి రాసి తల్లులకు, పెద్దలకు అందరి కీ పేరు పేరునా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. రాష్ట్రం నలు మూలల నుంచి ఆంధ్ర రాష్ట్ర నలు మూలల నుంచి, తెలంగాణ రాష్ట్రం నుంచి జనసేన 9వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆంధ్ర రాజధాని అమరావతిలోని మంగళగిరి నియోజక వర్గం, తాడేపల్లి మండలంలోని ఇప్పటం గ్రామ పంచాయితీలో దామోదరం సంజీవయ్య సభా ప్రాంగణానికి విచ్చేసిన కొదమసింహాల్లాంటి జన సైనికులకు, ఆడబెబ్బులి లాంటి వీర మహిళలకు, ధైర్యంతో, సార్యంతో స్థానిక పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేసిన సరికొత్త తరం.. పంచాయితీ, ఎంపీ టీసీ, జెడ్పీటీసీ అభ్యర్థులకు, పోటీ చేసిన వారికి, గెలిచిన వారికి ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక నమస్కారాలు.

**ఇప్పటం గ్రామాభివృద్ధికి రూ. 50 లక్షలు**

ఈ సభను జరుపుకునేందుకు అనుమతినిచ్చి మా పొలాల్లో సభను చేసుకోమని చెప్పిన ఇప్పటం గ్రామ రైతు సోదరులకు ముందుగా కృతజ్ఞతలు. మీరు చూపించిన ఈ ప్రేమ, సభ పెట్టుకోండని అండగా నిలబడ్డందుకు మీకు మాటిస్తున్నాను. ఇప్పటం గ్రామ అభివృద్ధికి వ్యక్తిగతంగా నా ట్రస్టు నుంచి 50 లక్షల రూపాయలు ఇస్తున్నాను. మా జనసేన నాయకుల ద్వారా మంగళగిరి పార్టీ కార్యాలయంలో ఒక కార్యక్రమం ఏర్పాటు చేసి, పందాయతికి రైతు పెద్దల ద్వారా గ్రామ పందాయితికి అందచేస్తాను

**తోటి బీమ్లానాయక్‌లకు నమస్కారాలు**

సభ నిర్వహణకు అనుమతిచ్చిన పోలీసు అధికారులకు, ట్రాఫిక్ నియంత్రించిన అధికారులకు, సోదరులైన మా తోటి కానిస్టేబుళ్లకు, తోటి బీమా నాయక్‌లు అయిన ఎస్సైలకు అందరికీ పేరు పేరు నా నమస్కారాలు ధన్యవాదాలు. పార్టీకి మొదటి నుంచి నిలకడగా వెన్నంటి పార్టీ కార్యక్రమాలు చూసుకుంటున్న పార్టీ ప్రోగ్రామ్స్ కమిటీ చైర్మన్ కేకేకి, 12 కమిటీల సభ్యులకు, నెల రోజుల నుంచి పడిన కష్టానికి సహకరించిన వలంటీర్లకు, ఆడపడుచులకు, నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు. మీ కష్టాన్ని నేను మర్చిపోను. రాష్ట్ర క్షేమం, అభివృద్ధి బాగుండాలని నిరంతరం కృషి చేస్తున్న పత్రికాధిపతులకు, పాత్రికయులకు నా హృదయ పూర్వక కృతబ్బతలు తెలియచేసుకుంటున్నాను. ఎలక్ట్రానిక్ మీడియా రంగానికి, సామాజిక మాధ్యమాల్లో నిస్పక్షపాతంగా అభిప్రాయాలు, సూచనలు తెలియచేస్తున్న రాజకీయ విశ్లేషకులు, సీనియర్ జర్నలిస్టులకు నమస్కారాలు. జనసేన మద్దతుదారులు, ఆశీష ప్రజానీకానికి, సామాజిక మాధ్యమాల్లో ప్రపంచ వ్యాప్తంగా సభను వీక్షిస్తున్న ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయ పూర్వక నమస్కారాలు. పార్టీ నిర్మాణం ఎలా ఉంటుంది అని ఎప్పుడూ ప్రశ్నించే వారు. ఈ రోజున ప్రతి జిల్లాలో, మండలాల్లో అధ్యక్షులు, కార్యవర్గానికి పేరు పేరు నా నమస్కారాలు. పీఏసీ సభ్యులకు సమస్కారాలు. రాజకీయాల పట్ల అవగాహన, దేశభక్తి పెంపొందించుకోవాల్సిన సమయంలో నాలో బలమైన మార్పు దారి చూపిన మా సోదరులు, ఈ రోజున రాజకీయ పాలసీలు మాట్లాడడానికి కారకులు మా సోదరులు నాగబాబు. నెల్లూరు వీఆర్ లా కాలేజీలో చదువుకుంటున్నప్పుడు ఆయనిచ్చిన 'వుయ్ ద పీపుల్... వి ద నేషన్' అనే పుస్తకం నాకు ప్రేరణ. అది నాకు ఒక బైబిల్ అయిపోయింది. దాని స్ఫూర్తే ఈ రోజు మీ ముందుకు ఉండడానికి కారణం అయిన సోదరులు నాగబాబుకి హృదయపూర్వక నమస్కారాలు. గెలిచినా ఓడినా జనసేనతోనే ప్రయాణం అని చెప్పిన ఉమ్మడి రాష్ట్ర మాజీ సభాపతి, పీఏసీ బైర్మన్, పార్టీ సీనియర్ నాయకులు నాదెండ్ల మనోహర్‌కి హృదయపూర్వక నమస్కారాలు. పార్టీ పెట్టినప్పటి నుంచి, పార్టీ పెట్టక ముందు 2008 నుంచి వెన్నంటే ఉన్న హనీఫ్‌కి, శంకర్ గౌడ్‌కి, పార్టీ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డికి, తెలంగాణ కార్యవర్గానికి, విద్యార్థి విభాగం అధ్యక్షులు సంపత్ నాయక్‌కి, తెలంగాణ జనసైనికులకు హృదయపూర్వక నమస్కారాలు.

**మగవాళ్లకు గుండెల్లో ధైర్యం నింపాల్సింది వీర మహిళలే**

9వ ఆవిర్భావ సభ ముఖ్యాంశాల్లోకి వెళ్లే ముందు మన గురించి మనం విశ్లేషించుకుందాం. ఈ సందేశం జనసైనికులు, క్రియాశీలక కార్యకర్తలు, వీర మహిళల కోసం. మనం ప్రేమించే వ్యక్తి మీద ప్రేమ పక్క వారికి ఇబ్బంది కలిగించకుండా ఉండాలి. ఆ వ్యక్తి మీద ప్రేమ మీ తల్లిదండ్రులకు బరువు కారాదు, ఆ వ్యక్తి మీద ప్రేమ దేశం వైపు సమాజం వైపు మళ్లించండి. ఆదిశక్తిని ఆరాధించే వాడిని కాబట్ట మహిళా విభాగానికి వీర మహిళా విభాగం అని పేరు పెట్టాను. పురాణాలలో కామ క్రోధ లోభ మధమాత్సర్యం తలకెక్కిన పురుష దేవతలను ఓడించి, చివరికి శరణు వేడుకుంటే తిరిగి పురుష దేవతలకు శక్తులిచ్చింది ఆ ఆదిశక్తే. అలాంటి ఆదిశక్తి ప్రతిరూపాలయిన వీర మహిళలు, ఆడపడుచుకులకు హృదయపూర్వక నమస్కారాలు. చరిత్రలో ఖడ్గ తిక్కన గురించి చదువుకున్నాం. ఆయన యుద్ధం నుంచి పారిపోతే తల్లి, భార్య ఇద్దరు పసుపు, గాజులు ఇచ్చి పంపుతారు. మగ వాళ్లు మగవాళ్లుగా ప్రవర్తించకపోతే వీర మహిళలే వారి గుండెల్లో ధైర్యం నింపాలి. మార్పు తీసుకు రావాలి. అలాంటి వీరత్వం చూపించే ఆడపడుచులకు నా గుండె లోతుల్లో నుంచి కృతజ్ఞతలు తెలియ చేసుకుంటున్నాను.

**తెలంగాణ నాయకత్వానికి నమస్కారాలు**

స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో, తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన వాడిని. అణగారిన వర్గాలకు అండగా నిలబడిన వాడిని. అందుకే అందరూ మర్చిపోయినా అణగారిన వర్గాల నాయకుడు దామోదరం సంజీవయ్య పేరు ఈ వేదికకు పెట్టాం. అందరూ మర్చిపోయినా మేము మర్చిపోం. ఆయన్ను మా గుండెల్లో పెట్టుకుంటాం. ఆయన స్ఫూర్తితోనే రాజకీయాలు చేస్తాం. అణగారిన వర్గాలకు అండగా ఉండే వాడిని. అన్ని వర్గాల వారి అభివృద్ధికి చేదోడు వాదోడుగా ఉండే వాడిని. అందరూ బాగుండాలని కోరుకునే వాడిని. తెలంగాణ సంస్కృతిలో భాగమైన అలాయ్ బలాయ్ సంస్కృతిని గౌరవించే వాడిని. దసరా రోజున జమ్మి చెట్టు ఆకులిచ్చి ఆత్మీయాలింగనం చేసుకుంటాం. రాజకీయాలలో కూడా ప్రజాసమస్యల పరిష్కారం కోసం కొన్నిసార్లు మాట మాట అనుకుంటాం. స్థాయి దాటీ మాటలు అనుకుంటాం. అలా అనుకున్నప్పుడు రాజకీయపరమైన విభేధాలు తప్ప వ్యక్తిగత ద్వేషాలు ఉండరాదని నమ్మిన వాడిని. నాలో అలాయ్ బలాస్ స్ఫూర్తిని నింపిన సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ కేంద్ర మంత్రి, హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయకి హృదయ పూర్వక నమస్కారాలు. ఉభయ రాష్ట్రాల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సోము వీర్రాజుకి, బండి సంజయ్‌కి నమస్కారాలు తెలియచేసుకుంటున్నాను, ఉభయ రాష్ట్రాల్లోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు నమస్కారాలు. సీపీఐ, సీపీఎం నాయకులు మధుకి, రామకృష్ణకి సోదరులు, మంత్రి కల్వకుంట్ల తారకరామారావుకి, టిఆర్ఎస్ అధినాయకత్వానికి హృదయ పూర్వక నమస్కారాలు. తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియా శీలకంగా వ్యవహరించిన మాజీ మంత్రి, తెలుగు ప్రజల మంచిని కోరే డాక్టర్ విజయ రామారావుకి నా నమస్కారాలు. ఉత్పత్తి కులాలనైన బీసీ కులాలు పరిపుష్టంగా ఉండాలని మాకు చెప్పిన మాజీ మంత్రి బోర నరసన్న గౌడ్‌కి నా నమస్కారాలు. తెలంగాణ, ఆంధ్ర మేధావులు, సామాజిక కార్యకర్తలకు నా నామస్కారం.

**నా సంస్కారం వైసీపీ వారికీ నమస్కారం పెట్టమంటోంది**

అలాగే టీడీపీ నాయకులు, సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడుకి హృదయపూర్వక నమస్కారాలు. తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలకు నమస్కారాలు. నా సంస్కారం వైసీపీ వారికి కూడా నమస్కారం పెట్టమంటోంది. వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు కూడా జనసేన పార్టీ 9వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నా హృదయ పూర్వక నమస్కారాలు. వైసీపీలో చాలా మంచి నాయకులు ఉన్నారు. వైసీపీ అనగానే మనకు కనిపించే బూతులు తిట్టే మంత్రులు మాత్రమే కాకుండా మంచి నాయకులు కూడా ఉన్నారు. దురదృష్ట వశాత్తు ఈ మధ్య చనిపోయిన మంత్రి మేకపాటి గౌతం రెడ్డి, ఆయన తండ్రి మేకపాటి రాజమోహన్ రెడ్డికి కూడా నమస్కారాలు. వైసీపీ నెల్లూరు జిల్లా నాయకులు ఆనం రామనారాయణ రెడ్డికి హృదయ పూర్వక నమస్కారాలు. నాకు చిన్నప్పటి నుంచి తెలిసిన మాగుంట శ్రీనివాసుల రెడ్డికి, కళా బంధు మాజీ ఎంపీ సుబ్బిరామిరెడ్డికి నా నమస్కారం.

**150 మందితో మొదలై... 5 లక్షల క్రియాశీలక సభ్యుల వైపు...**

నమస్కారాల పర్వం పూర్తయ్యింది. ఇంత మందికి నమస్కారాలు పెట్టామంటే అది జనసేన సంస్కారం. ఒక పార్టీని నడపడం అంటే ఏంటి? పార్టీని నడపడం అంటే వేల కోట్లు ఉండాలా? నా దృష్టిలో ఒక బలమైన సైద్దాంతిక బలం ఉండాలి. ఆ సిద్ధాంతాన్ని బతికించే వ్యక్తుల సమూహం ఉండాలి. అది ఎప్పుడూ ఒకరిద్దరితోనే మొదలవుతుంది. బలమైన సిద్ధాంతాన్ని పట్టుకుని ఉండడం, పట్టుకుని ఉన్న ఇన్ని లక్షల మందితో కలసి ఉండడం, వారిని కలిపి ఉంచడం. 2014లో ఏ మాత్రం రాజకీయ అనుభవం లేని ఆరు మంది రాష్ట్ర కార్యవర్గం, 150 మంది క్రియాశీలక కార్యకర్తలు, 2014 మార్చి 14 ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల ఉమ్మడి రాజధానిలో జనసేనను, ప్రారంభించాం. నేటికి 8 సంవత్సరాలు పూర్తి చేసుకుని 2022 మార్చ్ 14 నాటికి ఆరు, మందితో ప్రారంభమైన రాష్ట్ర కార్యవర్గం ఈ రోజు 76 మందికి చేరింది. లీగల్, చేనేత, మత్స్యకార, ఐటీ,డాక్టర్స్, కార్యక్రమాల విభాగాల్లో 400 మందితో, జిల్లా కార్యవర్గం 330 మందితో, 416 మండలాల్లో మండలాధ్యక్షులతో, 13, 369 పంచాయితీల్లో 12,200 పంచాయితీల్లో జన సైనికులు రేపు కార్యవర్గంగా మారబోతున్నారు. 150 మంది క్రియాశీలక కార్యకర్తలతో మొదలైన ప్రయాణం నేడు 5 లక్షల మంది దిశగా ముందుకు వెళ్తున్నాం. ఈ రోజున 3,26,000 వేల క్రియాశీలక కార్యకర్తలు ఉన్నారు. ఎక్కడ 150 ఎక్కడ 3,26, 000 ఈ మొత్తం సాధించడానికి ఎనిమిది సంవత్సరాల కాలం పట్టింది.

---

## నారీస్వరం

### జనసేన రాజకీయ "షణ్ముఖి వ్యూహం"

జనసేన పార్టీ 9వ ఆవిర్భావ దినోత్సవం రాబోయే సార్వత్రిక ఎన్నికలకు సమర శంఖం పూరించిన వేదిక గా నిలిచింది. తొమ్మిదేళ్ల ప్రస్థానాన్ని వివరిస్తూనే రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ జనసేన పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, వైఖరిని స్పష్టంగా అధినేత తెలియచేస్తూనే ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, రాజధాని భూములు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి – అప్పులు, మద్యం పాలసీలు, పీఆర్సీ, ఇసుక, సీపీఎస్ రద్దు, నిరుద్యోగుల స్వయం ఉపాధి, ఉద్యోగుల జీతాల వెతలు, ఎయిడెడ్ స్కూల్స్ మూసివేత అన్ని సమస్యలపై తన గళం ఎత్తారు. అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వికాసానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రుణ విముక్తి కల్పించి ఆర్థికాభివృద్ధి సాధన కోసం జనసేనాని ప్రకటించిన "షణ్ముఖ వ్యూహం"

- **బలమైన కొత్త పారిశ్రామిక విధానం తీసుకురావడం, పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించటం.**
- **అమరావతిని అభ్యుదయ రాజధానిగా తీర్చిదిద్దుతూ, విశాఖ, విజయవాడ, తిరుపతిలను హైటెక్ నగరాలుగా తీర్చిదిద్దడం.**
- **కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య గారి పేరు నామకరణం.**
- **తెల్ల రేషన్ కార్డుదారులందరికీ గృహ నిర్మాణానికి ఇసుకను ఉచితంగా అందించడం.**
- **జనసేన సౌభాగ్య పథకం ద్వారా నిరుద్యోగులకు స్వయం ఉపాధి పొందుతూ, ఇతరులకు కూడా ఉపాధి కల్పించే వారికి ప్రభుత్వం తరుపున రూ.10 లక్షలు అందించడం.**
- **వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు పంటలకు గిట్టుబాటు ధరలు ఇస్తూ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, పంట కాల్వలు నిర్మించడం.**
- **ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడం, ఉద్యోగులకు సీపీఎస్‌ను విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించడం.**

**అధికార పార్టీ దురహంకారాన్ని ఎండగడుతూ కొత్త ప్రజా ప్రభుత్వం స్థాపిస్తాం అంటూ ఆవిర్భావ సభ నుండే అధినేత పార్టీ శ్రేణులకు లక్ష్యాన్ని నిర్దేశించారు.**

జనసేనాని యుద్ధానికి సిద్ధం అంటే జన సైన్యం యుద్ధ నీతిని అనుసరించాలి. అస్త్రాలను సిద్ధం చేసుకోవాలి పోరాటాలకు సిద్ధపడాలి. రాజకీయం అంటే ఎత్తులు, వ్యూహాలు తప్పనిసరి ఈ క్రమంలో ప్రత్యర్ధుల ఉచ్చులో పడకుండా ఉండాలి విచక్షణ కోల్పోకుండా వ్యవహరించాలి. పార్టీకి ఉన్న బలం కలలు సాకారం చేసుకోగలిగే శక్తి సామర్థ్యాలు మెండుగా ఉన్న యువత. ఆ యువత ఆవేశాన్ని ఆలోచనగా మార్చుకోవాలి. ఆలోచనను ఆచరణ దిశగా మలుచుకోవాలి. అధికార పార్టీ వ్యతిరేక శక్తులన్నీ వ్యక్తిగత ప్రయోజనాలను విడిచి రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి వస్తే పొత్తుల గురించి ఆలోచిస్తామని అధినేత చెప్పటం తప్పు కాదు. అది రాజకీయ పరిణామాల దృష్ట్యా జరగాల్సిన ప్రక్రియ. ఎప్పటి గురించో ఊహాగానాలు చేయటం సబబు కాదు అధినేతపై విశ్వాసంతో నడవటం ముఖ్యం. ప్రభుత్వ విధానాలే మన ముందు ఉన్న మార్గాలు తప్పుడు నిర్ణయాల పట్ల వ్యతిరేకత మనకు అందివచ్చిన అవకాశాలు. వ్యతిరేకతను ఓటుగా మలుచుకొనే నేర్పు రావాలి. అధినేత నిర్ణయాల పట్ల ఓర్పు కావాలి. భవిష్యత్తు రాజకీయాధికారానికి బాటలు వేస్తూ మన విజయానికి సోపానాలు వేసుకోవాలి.

"భవిష్యత్తు జెండాను మోయటం కంటే బాధ్యత ఏముంటుంది ఒక తరం మార్పు కోసం యుద్ధం చేయటం కంటే సాహసం ఏముంటుంది?"

– టీం నారీస్వరం

(మొదటిపేజీ తరువాయి)

## వైసీపీ ఓటమి ఖాయం

వైసీపీకి రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా ప్రజలే బుద్ధి చెబుతారు. దయచేసి ఇప్పటికైనా వ్యక్తిగత విమర్శలు మానుకొని, కాకినాడ అభివృద్ధికి సమయం కేటాయిస్తే ప్రజలు కొంతవరకైనా హర్షిస్తారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ద్వారంపూడి గెలిచే పరిస్థితే లేదు. ఆయనపై ముత్తా శశిధర్ ఘన విజయం సాధించి తీరుతారు. మా నాయకులు ఇప్పటికే ఆ ప్రాంతంలో బలంగా పని చేస్తున్నారు. గతంలో మా వీర మహిళలను ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి గాయపరిచారు. రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వాళ్లే ఇంటింటికి వెళ్లి ప్రజల ద్వారా సరైన గుణపాఠం చెబుతారు.

## జనసేనపార్టీ జెండా ఆవిష్కరణ



సింగవరం, (జనస్వరం) : విజయనగరం జిల్లా, చీపురుపల్లి నియోజకవర్గం, సింగవరం గ్రామంలో మొట్ట మొదటిసారిగా గ్రామ జనసైనికులు అందరూ పవన్ కళ్యాణ్‌పై విశ్వాసంతో గ్రామంలో జనసేన పార్టీ జెండాను విజయనగరం నియోజకవర్గం ఇంచార్జీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరంలో జనసైనికులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు భారీ ఎత్తున వచ్చి, సింగవరం జనసైనికులకు అండగా నిలిచి కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు.

## అనారోగ్య బాధితుడికి ఆర్థిక సాయం అందజేత



**రాజోలు, (జనస్వరం) :** మండలంలోని వేగివరి పాలెం గ్రామానికి చెందిన ఉల్లంపర్తి వెంకటేశ్వరవు (లివర్) అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న జనం కోసం మన జనసేన రాజోలు కువైట్ సభ్యులు యర్రంశెట్టి బాబీ ఆధ్వర్యంలో రూ.22,000 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేగివారిపాలెం సర్పంచ్ పప్పుల సాయిబాబు, ఉల్లంపట్టి దర్శనం, ఆచంట వెంకటేశ్వరవు, పొడలడా జనసైనికుడు పంచ దార చినబాబు, అడ్డాల గోపి, జనసేన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## అమ్మపాలెం గ్రామానికి వాటర్ ట్యాంక్

దెందులూరు, (జనస్వరం) : "గెలుపు ఓటములు మనల్ని ఆపలేవు. గెలిచినా ఓడిన ప్రజల అవసరాలకోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటాం" అని చెప్పిన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మాటల స్ఫూర్తిగా, జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా, దెందులూరు నియోజకవర్గంలోని అమ్మపాలెం గ్రామానికి ఆ గ్రామ జనసైనికులు అందరూ కలిసి ప్రజల అవసరాల కోసం రూ.2 లక్షల విలువ అయిన వాటర్ ట్యాంకర్ ని చేయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామంలో నీటి కొరత ఉండడంతో ప్రజలు కష్టాలు తెలుసుకొని ఈ వాటర్ ట్యాంక్ ద్వారా గ్రామంలో నీటి కొరత లేకుండా చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.




# వెదురుకుప్పంలో అక్రమ పాస్‌బుక్‌ల దందా

- వెదురుకుప్పంలో అక్రమ పాస్‌బుక్‌ల దందా..
- పది వేలకు ఎకరా భూమి పట్టా.. బ్యాంకుల్లో రుణాలు
- రైతులు తహసిల్దార్ కార్యాలయం ముట్టడి
- అక్రమ పాస్‌బుక్‌ల దందా నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- జనసేన నాయకులు యుగంధర్ పొన్న

**వెదురుకుప్పం, (జనస్వరం) :** వెదురుకుప్పం తహసిల్దార్ కార్యాలయంలో గురువారం భూకబ్జాలతో మోసపోయిన ఆళ్ల మడుగు, పచ్చికాపలం, తిరుమలయ్య పల్లి పంచాయతీల రైతులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి, నిరసన తెలియజేశారు. రైతులు, తాసిల్దార్ రైతుల మధ్య కొంత వాగ్వాదం చోటు చేసుకుంది. మండలంలో కొంతమంది వైసీపీ నాయకుల ప్రోద్బలంతో దొంగ పాస్ పుస్తకాలు సృష్టిస్తున్నారని రైతులు వాపోయారు. మండలంలో చాలా మంది రైతుల పట్టాదారు పాస్ పుస్తకాల్లో సర్వే నంబర్లు, పేరు, విస్తీర్ణంలో తప్పులు దొర్లాయని, వాటిని సరిచేయకపోతే రైతులు, ప్రత్యేకించి పేద రైతులు భూమిపై హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని జనసేనా పార్టీ నాయకులు పొన్నా యుగంధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భూరికార్డుల్లో అనేక తప్పులున్నాయన్నారు. మండలంలో సుమారు కొన్ని వందల ఎకరాల భూమికి ఇలా నకిలీ పాస్ పుస్తకాలు తయారు చేసినట్టు తెలిసింది. అంటే.. నిజంగా ఈ వందల ఎకరాల భూమి లేదు. కానీ కేవలం కాగితాలపై అంటే పట్టాదారుల పాస్ బుక్ లపై మాత్రమే ఈ భూమి కనిపిస్తుంది. అంతేకాదు కేవలం పట్టాదారు పాస్‌బుక్ మాత్రమే కాదు, ఆన్‌లైన్‌లోనూ అప్‌డేట్ చేసినట్టు సమాచారం. కాగా ఈ నకిలీ పట్టాదారు పాస్ బుక్‌లతో కొందరు బ్యాంకుల్లోనూ లక్షల రుణాలు పొందినట్టు తెలిసింది. ఈ నకిలీ పాస్ బుక్‌లను తాకట్టు పెట్టి ఈ రుణాలు పొందారు. వెదురుకుప్పం మండలంలో ఆళ్ల మడుగు, పచ్చికాపలం, తిరుమలయ్య పల్లి, దేవరగుడి పల్లి పంచాయతీలకు సంబంధించిన రెవెన్యూ లెక్కదాకలలో ఈ అవినీతి కార్యక్రమాలు జరుగుతున్నట్టు రైతులు ఆరోపిస్తున్నారు. అయితే రెవెన్యూ అధికారులు ఈ తప్పును అంగీకరించడం లేదని, చిన్న చిన్న పొరపాట్లతో ఇలా నకిలీ పట్టా పుస్తకాలు వచ్చి ఉండొచ్చని, ఇది వరకు ఉన్న అధికారుల సమక్షంలో జరిగాయని కొట్టేసే ప్రయత్నం చేశారు. బాధితులు మాట్లాడుతూ అనేకసార్లు వెదురుకుప్పం తహసిల్దార్ కార్యాలయానికి వచ్చి అధికారులకు విన్నవించుకున్నప్పటికీ వారి దగ్గర నుంచి ఎలాంటి స్పందన రాకుండా కాలయాపన చేస్తున్నారని, ఇది ఇలాగే కొనసాగితే మేము మరొకసారి ధర్నా కార్యక్రమం పెద్ద ఎత్తున చేసి, ఆత్మహత్యకు పాల్పడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. పది రోజులలో సమస్యలను పరిష్కరిస్తామని తహసీల్దార్ పార్వతీ హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో రైతులు, తదితరుల పాల్గొన్నారు.



## తులసిరెడ్డి నోరు అదుపులో పెట్టుకో?



**అనంతపురం, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పై కాంగ్రెస్ నేత తులసిరెడ్డి చేసిన వ్యాఖ్యలను జనసేన పార్టీ రాయల సీమ ప్రాంతీయ కమిటీ సభ్యు రాలు పసుపులేటి పద్మావతి తీవ్రంగా ఖండించారు. అనంతరం పద్మావతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేత తులసి రెడ్డిని పులివెందుల ప్రజలు ఎప్పుడో తరిమికొట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ, తులసి రెడ్డి ముగిసిపోయిన అధ్యాయానికి చెందిన వారన్నారు. తులసి రెడ్డి వ్యాఖ్యాలు చూస్తుంటే వైసీపీలో కీలుబొమ్మగా మారారేమోనని అనుమానం వస్తోందన్నారు. ప్రబల్బాలు పలికే తులసి రెడ్డికి ఈరోజు దామోదరం సంజీవయ్య పేరు గుర్తొచ్చిందా అని ప్రశ్నిం చారు. దామోదరం సంజీవయ్య నిజాయితీ పరిపాలన గురించి దేశ వ్యాప్తంగా తెలియజేస్తున్నది ఒక్క జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ మాత్రమేనన్నారు. నిజంగా తులసి రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే పులివెందుల కేంద్రంగా ఉండి వైఎస్ జగన్ రెడ్డిపై పోరాటం చేయాలన్నారు. అంతేకాని పేపర్ ప్రకటనలకే పరిమి తం అయ్యి కీలుబొమ్మగా వ్యవహారాలూ చేయొద్దని హితువు పలికారు.

## పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం



**ఇప్పటం, (జనస్వరం) :** గుంటూరు జిల్లా మంగళ గిరి నియోజకవర్గం తాడేపల్లి మండలం ఇప్పటం గ్రామస్తులు జనసేన అధి నేత పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన చేనేత వికాస విభాగం చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇప్పటం గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామంలో జనసేన ఆవిర్భావ సభ ద్వారా మా గ్రామానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జనసేన ట్రస్ట్ ద్వారా రూ.50 లక్షలు తమ గ్రామానికి విరా ళంగా ఇచ్చినందుకు కృతజ్ఞతగా పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. అలాగే గ్రామస్తులం దరు కమిటీగా ఏర్పడి ఈ నిధులను గ్రామంలోని అభివృది పనులకు కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనసైనికుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**మడకశిర, (జనస్వరం) :** నియోజకవర్గంలోని రోళ్ల మండలం రత్నగిరి పంచాయతీలో రవి అనే జనసైనికుడు కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కర్ణాటకలోని తుముకూరు జిల్లా ఆస్పత్రిలో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ జనసైనికులు కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి అండగా ఉంటామని మడకశిర నియోజకవర్గం జనసైనికులు ముందుకు వచ్చి ఆ కుటుంబానికి రూ.10,000 వేల ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడైనా జనసైనికులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా జనసేనపార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.


## ఆవిర్భావ సభకు స్థలం ఇచ్చిన కృతజ్ఞతలు

గుంటూరు, (జనస్వరం) : ఎంతో విజయవంతంగా ముగిసిన జనసేనపార్టీ 9వ ఆవిర్భావ దినోత్సవ మహా సభకు ఎన్నో ఒత్తిళ్ళకు ఓర్చి, ఎంతో ధైర్యంతో "మేము ఉన్నాము జనసేన కోసం" అంటూ ఆ మహాసభ జరపడానికి వారి స్థలాన్ని కేటాయించి మరియు తగు ఏర్పాట్లలో ఎంతో సహకారం అందించిన తాడేపల్లి మండలం, ఇప్పటం గ్రామ రైతులు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తరపున, ప్రతీఒక్క జనసైనికుని తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో మీరు చూపిన ధైర్యం, మీరు నిలబడిన తీరు మిక్కిలి ప్రశంసనీయమన్నారు. ఎప్పటికీ మీరు ప్రతీ జనసైనికుని గుండెలో ఉండిపోతారన్నారు.



# రాజంపేటను జిల్లాగా ప్రకటించాలి

### జనసేన పార్టీ నాయకులు బాలసాయి కృష్ణ



**రాజంపేట, (జనస్వరం) :** కడప జిల్లాలో అన్ని అర్హతలు ఉన్నా రాజంపేట పార్లమెంట్ కేంద్రంగా ఉండి కూడా రాజంపేటను కాదని కొండ ప్రాంతాల్లో ఉన్న రాయచోటిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తామంటే ఒక సామాన్యుడిలా నిరసన తెలిపే హక్కును కూడా కాలరాస్తూ పోలీసులలో అక్రమ కేసులు పెట్టి బెదిరిస్తున్నారు అంటే మనం ఏం సాధించాం? ఐదువేలకు పైగా అభ్యంతరాలను కలెక్టర్‌కి రాష్ట్ర ముఖ్యమంత్రికి, సంబంధిత శాఖలకు తెలియజేయడమే కాకుండా పోస్టుకార్డుల ఉద్యమం, డిజిటల్ క్యాంపెయిన్, వినూత్న రీతిలో అనేకరకాలుగా ప్రభుత్వానికి నిరసన తెలిపిన ఎలాంటి చలనం లేకపోగా రాయచోటిలో జిల్లా కేంద్రం ఏర్పాటుకు అడుగులు వేస్తున్నారు. అంటే రాజంపేట ప్రజలు చేతకాని వారని ప్రభుత్వం భావిస్తున్నట్లు అనిపిస్తుంది. ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్, మునిసిపల్ చైర్మన్, ఎమ్మార్వో, ఎస్ ఐ, డి ఎస్ పి ఇలా అందరినీ ఒకే సామాజిక వర్గం వారిని తీసు కొని ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం తలొగ్గని పక్షంలో కోర్టులను ఆశ్రయించే ఈ ఉద్యమాన్ని మిగతా పార్టీలతో, కుల సంఘా లతో, విద్యార్థి సంఘాలతో కలిసి జనసేన పార్టీ తరపున ప్రభుత్వం ఊహిం చని స్థాయికి తీసుకెళ్లి రాజం పేటను ఎలాగైనా జిల్లాగా ఏర్పాటయ్యే వరకు పోరాడు తామని జనసేన పార్టీ నాయకులు బాల సాయి కృష్ణ తెలిపారు. పొట్టి శ్రీ రాములు జయంతి సందర్భం గా రాజకీయ నాయకులలో చిత్తశుద్ధి, నీతి నిజాయితీ, రాజ కీయ విలువలు, నేటి తరానికి ధైర్య సాహసాలను ప్రసాదించాలని పొట్టి శ్రీరాములుని ప్రార్థిస్తున్నామని తెలిపారు.

# రాష్ట్ర బడ్జెట్లో దివ్యాంగులకు తీవ్ర అన్యాయం

### జనసేన నాయకులు గోగన ఆదిశేష



బాపట్ల, (జనస్వరం) : గుంటూరు జిల్లా బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేష మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి 25 మంది దివ్యాంగుల మహిళపైన లైంగిక దాడులు అత్యాచారాలు జరిగాయన్నారు. ఈ నెల 8న కర్నూలు జిల్లా, చిత్తూరు జిల్లాలోనే దివ్యాంగుల మహిళలపైన దాడులు అత్యాచారాలు జరిగిన సీఎం జగన్ ఇంతవరకు పట్టించుకోలేదు. గత ప్రభుత్వం 2018-2019 బడ్జెట్ లో రూ.120 కోట్లు కేటాయించారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండు బడ్జెట్ లో దివ్యాంగులకు మొండిచెయ్యి చూపించారు. 2022-2023 బడ్జెట్లో జగన్ రెడ్డి 37 కోట్ల రూ.20 లక్షల బడ్జెట్ పెట్టి గత ప్రభుత్వం బడ్జెట్ కన్నా తగ్గించి రాష్ట్రంలో ఉన్న దివ్యాంగుల అందర్నీ అవమానపరిచారు. రాష్ట్రంలో ఉన్న దివ్యాంగుల అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లు పెద్ద వారందరూ కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం మనల్ని ఏ రకంగా అవమానము చేస్తోందో చూడండి అన్నారు. ఈ కార్యక్రమంలో కంది వెంకటరెడ్డి, గంట నాగమల్లేశ్వరరావు, దేవి రెడ్డి శ్రీనివాసరావు, షేక్ సుభాని పాల్గొన్నారు.

# దాడుల సంస్కృతిని విడనాడాలి

### జనసేన యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు వంగ లక్ష్మణ్ గౌడ్

నాగర్ కర్నూల్, (జనస్వరం) : నియోజకవర్గంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి దాడుల సంస్కృతి విడనాడాలని జనసేన యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు వంగ లక్ష్మణ్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఇటీవల టిఆర్ఎస్ పార్టీ నేతలు దాడి చేసిన బీజేవైఎం విజయభాస్కర్ రెడ్డి కుటుంబాన్ని జనసేన బృందం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎప్పుడు లేని విధంగా సంస్కృతిని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ప్రోత్సహిస్తున్నారని వెంటనే వాటికి చరమగీతం అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు నిర్వహించి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.ఆర్.రఘు, జానీ, రాకెష్ రెడ్డి, రేచర్ల శేఖర్, బారిగారి రాజేందర్, సూర్య, జెర్రిపాటి చంద్రశేఖర్, సంతోష్, గౌరవ్, బొట్కా రమేష్ పాల్గొన్నారు.




# అద్దంకి నాంచారమ్మ తల్లి జాతరలో మజ్జిగ పంపిణీ




కోడూరు, (జనస్వరం) : మండలంలో వేంచేసి ఉన్న శ్రీ అద్దంకి నాంచారమ్మ తల్లి జాతర మహోత్సవానికి విచ్చేయుచున్న అశేష భక్తులకు వేసవి దాహం తీర్చుటకు విశ్వనాథపల్లి జనసైనికులు జనసేన పార్టీ తరపున మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసైనికులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. ప్రతి ఒక్క భక్తుడు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా తెలియజేశారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ



**పాలకొండ, (జనస్వరం) :** జనసైనికుల సహాయ సహకారంతో పాలకొండ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు ఆధ్వర్యంలో నిన్న మరణించినటువంటి పాలకొండ గారమ్మ కాలనీలో ప్రియాంక అనే స్త్రీ ముగ్గురు ఆడపిల్లలను కనిందని తన భర్త తన పుట్టింటి వద్ద వదిలి వెళ్లి పోవడం, భర్త వేధింపులు తట్టుకోలేక మానసికంగా బలహీనమై ఫ్యాన్‌కి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. ఇది తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు సత్తిబాబు, ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆ బాధిత కుటుంబాన్ని ఓదార్చి రూ.11000లు ఆర్థిక సహాయం అందించారు. అలాగే ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభం



**రాజోలు, (జనస్వరం) :** రాజోలు ఏనుగుపల్లి వారి వీధిలో చాలా కాలంగా డ్రైనేజ్ పనులు పెండింగ్లో ఉండి ప్రజలు చాలా ఇబ్బందికి గురవుతున్నారు. పంచాయతీలో ఎన్నిసార్లు చెప్పినా వాయిదా వేస్తూ వచ్చారు. దీనితో జనసేన పార్టీ నుండి రాజోలు ఎంపీటీసీగా ఎన్నికైన దార్ల కుమారి లక్ష్మి మొట్టమొదటి మండల సమావేశంలో ఈ సమస్యపై గట్టిగా ప్రశ్నించారు. అధికారులపై వత్తిడి తీసుకువచ్చి కావలసిన అనుమతులు, నిధులు కేటాయించుకున్నారు. డ్రైనేజీ నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యలు ఎక్కడ ఉన్న పరిష్కరించేది ఒక్క జనసేనపార్టీ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆవిర్భావ సభలో గాయపడ్డ మహిళకు ఆర్థిక సాయం




**పెనుకొండ, (జనస్వరం) :** మార్చి 14వ తేదీన జనసేన పార్టీ ఆవిర్భావ సభలో పెనుగొండ మండలంలోని జనసేన పార్టీ తరపున13వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసిన వీరమహిళ శ్రీదేవి ప్రమాదవశాత్తూ గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు టీ.సీ.వరుణ్ ఫోన్ ద్వారా పరామర్శించి యోగ క్షేమాలు తెలుసుకొని రూ.10,000లు ఆర్థిక సాయం అందించారు. జిల్లా అధ్యక్షులు టీ.సీ.వరుణ్ తరపున జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య రూ 10,000లు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శిలు సిద్దు, శివ, జిల్లా నాయకులు వెంకట్ నారాయణ, పవనిజం రాజు, వీరమహిళలు చంద్రకళ, రూప, గీత, నాయకులు లోకేష్, విష్ణు, శివ శంకర్, రమేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



జనసేన పార్టీ ఆవిర్భావ సభలో ప్రమాదవశాత్తు గాయపడిన మండలంలోని 13వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసిన వీర మహిళ శ్రీదేవిని పరామర్శించి, రూ.10,000లు ఆర్థిక సహాయం రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత అందించారు. ఈ సందర్భంగా పెండ్యాల శ్రీలత మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభ పెద్ద ఎత్తున విజయవంతం అయినప్పటికీ ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. జనసేనపార్టీలో క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నందువల్ల వైద్య బీమా కింద రూ.50 వేలు వచ్చే విధంగా చూస్తామని, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇటువంటి అనుకొని ప్రమాదాలు జరిగినప్పుడు జనసేన కార్యకర్తలకు, వీర మహిళలకు, ఆర్థిక తోడ్పాటును అందించే విధంగా క్రియాశీలక సభ్యత్వాన్ని ప్రవేశపెట్టారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు కాశెట్టి సంజీవ రాయుడు, సురేష్, సంయుక్త కార్యదర్శులు శివ, పెనుగొండ మండల అధ్యక్షుడు మహేష్, సోమందేపల్లె అధ్యక్షులు జబిబుల్ల వీర మహిళలు కాసెట్టి సావిత్రి, శిల్ప,తేజలక్ష్మి, శిరీష నాయకులు తోట ప్రకాష్, టీఎన్ అంజి, కొండిశెట్టి ప్రవీణ్, లోకేష్, శివ శంకర్, విష్ణు, వెంకటేష్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



జనసేన పార్టీ ఆవిర్భావ సభలో ప్రమాదవశాత్తు గాయపడిన అనంతపురం జిల్లా, పెనుగొండ మండలం, 13వ వార్డు కౌన్సిలర్ జనసేన అభ్యర్థి శ్రీదేవిని రాయలసీమ ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పసుపులేటి పద్మావతి బాధితురాల ఇంటికి వెళ్లి వారి యోగ క్షేమాలు తెలుసుకుని, పరామర్శించారు. అనంతరం రూ.5000 వేల ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్ట కాలంలో ఎల్లప్పుడూ నాయకులకు, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు దేవరకొండ జయమ్మ, సురేష్, నార్పల తేజస్విని, అనంతపురం ప్రమీల, పెనుగొండ లోకేష్, వెంకటేష్, అనిల్, కళ్యాణదుర్గం మమత, త్రివేణి, తార తదితరులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెం కల్తీ సారా ఘటనపై న్యాయ విచారణ జరపాలి

## జనసేనపార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

**జంగారెడ్డిగూడెం, (జనస్వరం) :** జంగారెడ్డిగూడెంలో సంభవించిన మరణాలన్నీ కల్తీ సారా తాగడం వల్ల సంభవించినవేనని, దీనికి పూర్తిగా ప్రభుత్వం బాధ్యత వహించాలని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించినట్టు సహజ మరణాలు అయితే పోస్టుమార్టం రిపోర్టు ఇప్పటి వరకు ఎందుకు బయటపెట్ట లేదని నిలదీశారు. శాసనసభలో సీఎం చేసిన ప్రకటన రాష్ట్ర ప్రజల్ని తప్పుదోవ పట్టించే విధంగా ఉందన్నారు. జంగారెడ్డిగూడెంలో కల్తీసారా తాగి మృతి చెందిన బాధిత కుటుంబాలను మంగళవారం సాయంత్రం పీఏసీ సభ్యులు కె.నాగబాబుతో కలసి పరామర్శించారు. మడిచర్ల అప్పారావు, షేక్ సుభానీ, ఉయ్యాల శ్రీను, బండారు శ్రీనివాస్, బంకూరి రాంబాబుల కుటుంబాలకు ధైర్యం చెప్పారు. పార్టీ తరఫున 18 బాధిత కుటుంబాలకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందచేశారు. ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు జనసేన పార్టీ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం మనోహర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెంలో వారం రోజుల క్రితం జరిగిన పరిస్థితులపై క్షేత్ర స్థాయిలో అధ్యయనానికి పీఏసీ సభ్యులు నాగబాబులో కలసి వచ్చారు. ఇక్కడ నాటు సారా తాగి అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. క్షేత్ర స్థాయిలో పర్యటించి, బాధిత కుటుంబాలను పరామర్శించి వారి వేదన రాష్ట్ర ప్రజానీకం దృష్టికి తీసుకురావడం ప్రభుత్వంలో చలనం వస్తుందని, ఆ కుటుంబాలను ఆదుకుంటుందన్న నమ్మకంతో వచ్చాం. బాధిత కుటుంబాలకు జనసేన పార్టీ తరఫున భరోసా నింపడంతోపాటు భగవంతుడు వారి కుటుంబాలకు అన్ని రకాలుగా తోడుండాలని, ఇబ్బందులు కలగకుండా కాపాడాలని కోరుకుంటున్నాను. అప్పారావు, శ్రీనివాసరావు, సుభానీ, రాంబాబుల కుటుంబాలను వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారని తెలిపారు. మా బాధ్యతగా వారికి భరోసా నింపినట్లు తెలిపారు. అధైర్యపడవద్దని జనసేన పార్టీ అండగా ఉంటుందని చెప్పినట్లు తెలిపారు.

**కలెక్టర్ రమ్మంటున్నారని పిలిచి బెదిరించారు**

బాధిత కుటుంబాలతో మాట్లాడినప్పుడు ఆశ్చర్యకరమైన విషయాలు తెలిశాయి. రాత్రి గం. 12 సమయంలో కూడా సుభానీ కుటుంబానికి ఫోన్లు చేసి ఒత్తిడి చేశారు. నిన్న కలెక్టర్ రమ్మన్నారని పిలిపించి ఎవరితోనూ నాటు సారా వల్ల చనిపోయారని చెప్పవద్దంటూ బెదిరించారు. ఆదుకోవాల్సిన ప్రభుత్వం నుంచి ఒత్తిడి వస్తే ఏం చేయాలి. ఈ ప్రభుత్వానికి సహజ మరణం అంటే తెలియదనుకుంటా. గతంలో ఏలూరులో ఇలాగే అంతు చిక్కని కారణంతో 20, 30 మంది చనిపోతే ఉప ముఖ్యమంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి సొంత నియోజకవర్గంలో ఈ ఘటన జరిగితే అప్పుడూ ప్రభుత్వం ఇలాగే చేసింది. మున్సిపల్ సిబ్బంది నీటి సరఫరా మెయింటినెన్స్ సరిగా చేయకపోవడం వల్ల అంత మంది చనిపోయారు.

**బహిరంగంగా నాటు సారా అమ్ముతున్నారు**

ప్రభుత్వం సంపాదన కోసం మద్యం ధరలు విపరీతంగా పెంచేసి అమ్మకాలు చేస్తుంది. కొత్త కొత్త బ్రాండ్లు తెచ్చారు. అది ఏ బ్రాండో తెలియక భయపడి స్థానికంగా నాటు సారా తాగేసిన పరిస్థితి. జంగారెడ్డిగూడెంలో నాటు సారా అమ్మే దుకాణాలు 20 వరకు ఉన్నాయి అంటే మద్యం అమ్మకాలపై ఉన్న నియంత్రణ ఏ పాటిదో అర్థం అవుతుంది. 20 షాపుల్లో పబ్లిక్ గా నాటు సారా అమ్ముతుంటే ప్రభుత్వ స్పందన ఈ విధంగా ఉంది. వీరికి ఏం చెప్పాలి. గతంలో విశాఖలో ఓ పరిశ్రమలో ప్రమాదం జరిగినప్పుడు ముఖ్యమంత్రి హడావిడిగా అక్కడికి వెళ్లిపోయి ఆ కంపెనీ వాళ్లతో మాట్లాడి రూ. కోటి పరిహారం ప్రకటించారు. ఇక్కడ చూస్తే జంగారెడ్డిగూడెంలో మృతుల పోస్టుమార్టం రిపోర్టులు ఇప్పటి వరకు బయటపెట్టకపోగా, శాసన సభను తప్పుదోవ పట్టించే విధంగా ప్రకటనలు చేస్తున్నారు. ఇలాంటి సందర్భంలో రాజకీయాలు చేయాల్సిన అవసరం మాకు లేదు. ఓట్ల కోసం పని చేయడానికి ఇప్పుడే ఎన్నికలు లేవు కదా. ప్రజలకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా జనసేన పార్టీ తరఫున వారికి భరోసా ఇస్తాం. అది మా బాధ్యత.

**మీడియాపై నిందలు వేస్తున్నారు**

మరణించిన వారు ఆసుపత్రి వరకు చేరిన పరిస్థితి లేదు. కడుపు నొప్పి, కళ్లు కనబడడం లేదని చెప్పిన రెండు గంటల్లోనే వారంతా మృతి చెందారు. అది సహజ మరణం ఎలా అవుతుంది. ఇలాంటి ప్రకటనలు చాలా తప్పు. ఇంత జరిగినా ఇప్పటి వరకు సంబంధిత అధికారులు గానీ, కలెక్టర్ గాని రాలేదు. బాధ్యతగా మీరు వచ్చి ఆ కుటుంబాల్లో ధైర్యం నింపండి. వారికి సహాయం అందించండి. ఆ కుటుంబాలకు కనీసం తినడానికి తిండి కూడా లేని





పరిస్థితులు ఉన్నాయి. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలు అవి. మావంతుగా జనసేన పార్టీ తరఫున 18 కుటుంబాలకు కొద్దిపాటి ఆర్థిక సాయం అందిస్తున్నాం. ప్రభుత్వం నుంచి సరైన స్పందన రాకుంటే అవసరం అయితే ఆ కుటుంబాలతో కలసి నిలబడి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం. మీరు తప్పులు చేసి మీడియాపై దాడి చేస్తే ఏమొస్తుంది. మీడియా మీద నిందలు వేస్తున్నారు. అనుమానం ఉంటే విచారణ జరపాలి. అనవసరంగా ఎవరి మీదా నిందలు మోపొద్దు. జనసేన పార్టీ తరఫున బాధిత కుటుంబాలకు ఒకటే భరోసా ఇస్తున్నాం. మీరు ధైర్యంగా ఉండండి. అవసరం అయితే మీ కోసం న్యాయపోరాటం చేస్తాం. మీకు అండగా ఉంటాం. ప్రభుత్వం స్పందించి తగిన న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హామీ ఇస్తున్నానన్నారు.

**బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు వదలిపెట్టం – కె.నాగబాబు**

నాగబాబు మాట్లాడుతూ.. “పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ బాధిత కుటుంబాలను పరామర్శించి భరోసా వారికి ఇవ్వమని ఆదేశించారు. ఆ కుటుంబాలను చూస్తే చాలా బాధ కలిగింది. మద్య నిషేధం అని చెప్పి పనికిమాలిన బ్రాండ్లతో సామాన్యుడి ఆరోగ్యాన్ని బలి తీసుకుంటుంది. ఇలాంటి ఘటన జరిగినప్పుడు బాధ్యుల్ని పట్టుకుని లోపల వెయ్యకపోగా సహజ మరణాలు అంటూ ప్రభుత్వం ప్రకటనలు చేయడం కంటే దుర్మార్గం ఏముంది. సహజ మరణాలు అయితే మగవారు మాత్రమే చనిపోతారా? అదీ రెండు రోజుల్లో అంత మంది చనిపోతారా? స్పిరిట్ తో తయారు చేసే సారా తాగిన వారికి కళ్లు కనబడక పోవడం, పేగులు కాలిపోయినట్టు అవడం వంటి లక్షణాలు కనబడతాయి. బాధిత కుటుంబాలను పరామర్శించినప్పుడు వారు ఆ వివరాలు చెప్పారు. ప్రభుత్వం సహజ మరణాలు అని చెబుతోంది, మరీ అంత క్రూరత్వం పనికిరాదు. 30 మంది పైనే చనిపోయినట్టు తెలుస్తోంది. ఆ కుటుంబాలకు న్యాయం చేయాలి. ప్రభుత్వం తాను చేసిన తప్పుకు, నియంత్రణ రాహిత్యానికి మూల్యం చెల్లించి తీరాలి. మద్యం ఆదాయంతోనే రాష్ట్రం బతుకుతోందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. కల్తీ సారా అనుమతించిన మీరు బాధ్యత వహించి తీరాలి. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు వదలం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, పీఏసీ సభ్యులు చేగొండి సూర్య ప్రకాష్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్, చింతలపూడి నియోజకవర్గం ఇంఛార్జ్ మేకా ఈశ్వరయ్య, మత్స్యకార వికాస విభాగం ఛైర్మన్ బొమ్మిడి నాయకర్, రాష్ట్ర కార్యదర్శులు ఘంటసాల వెంకటలక్ష్మి, బోడపాటి శివదత్, పార్టీ నాయకులు బొలిశెట్టి శ్రీనివాస్, కరాటం సాయి, రెడ్డి అప్పలనాయుడు, విడివాడ రామచంద్రరావు, చిర్రి బాలరాజు, రవి, గుండా జయప్రకాష్, కాట్నం విశాలి, కడలి ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.


---

ప్రజలు గౌరవప్రదంగా జీవించడం

## వైసీపీ ప్రభుత్వానికి నచ్చదు

### జనసేన అధినేత పవన్ కళ్యాణ్

**అమరావతి, (జనస్వరం) :** ప్రజలు గౌరవప్రదంగా జీవించడం ఈ ప్రభుత్వానికి నచ్చదని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చెత్త పన్ను విధింపే ఒక దరిద్రం అనుకొంటే వసూలు చేస్తున్న విధానం మరింత దిగజారుడుగా ఉందన్నారు. కర్నూలులో వ్యాపారులు ఆ పన్ను చెల్లించలేదని దుకాణాల ముందు– సిటీలోని చెత్తను తెచ్చి వేసి అవమానిస్తారా? ఇది కచ్చితంగా మానవ హక్కుల ఉల్లంఘనే! ప్రజల మంచి కోరి పరిపాలన చేస్తున్నట్లు ఏ కోశానా కనిపించడం లేదు. పన్ను కట్టకపోతే సామాన్లు పట్టుకుపోతామని కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ వాళ్ళు ట్రాక్టర్లు వేసుకొని తిరగడం ఏం సూచిస్తోంది? అని ప్రశ్నించారు. డెయిలీ ఫైనాన్స్ వ్యాపారం చేసుకొనేవాళ్ళ ఆలోచనలా ఉందని పవన్ కళ్యాణ్ ట్విట్టర్ ద్వారా తెలిపారు.







---

ప్రశ్నించేవారిని అణగదొక్కాలని చూస్తే

## గుణపాఠం చెప్తాం

### జనసేన పార్టీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగ లక్ష్మణ్ గౌడ్



**నాగర్ కర్నూల్, (జనస్వరం) :** ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరికి ప్రశ్నించే హక్కు రాజ్యాంగం కల్పించింది. కానీ ప్రశ్నించే తత్వాన్ని పూర్తిగా అణగదొ క్కాలని చూస్తున్న స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పి తీరుతామని జనసేన పార్టీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగా లక్ష్మణ్ గౌడ్ హెచ్చరించారు. ఐదు రోజుల క్రితం బీజేపీ కార్యకర్త ఇంటిపై టీఆర్ఎస్ గూండాలు దాడి చేసిన అంశంలో శుక్రవారం బీజేపీ కార్యకర్త భాస్కర్ కుటుం బాన్ని పరామర్శించారు. దేశ రక్షణలో కృషిచేసిన బీజేపీ కార్యకర్త తండ్రిని విద్యాబుద్ధులు నేర్పిన రిటైర్డ్ టీచర్ అయినా తల్లిని కూడా టీఆర్ఎస్ గుండాలు దాడి చేయడం సిగ్గుమాలిన చర్యగా భావిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి చేసే భూకబ్జాలు, ఇసుక మాఫియా, నల్ల మట్టి దందా, అవినీతి అక్రమాలు వాటిపై ప్రశ్నిస్తే, ప్రశ్నించే వారిపై దాడులకు దిగుతారా అంటూ మండిపడ్డారు. ప్రజాసమస్యలపై అనునిత్యం పోరాడుతూ విధి నిర్వహణలో వీడియో చిత్రీకరిస్తున్న జర్నలిస్టులపై కూడా దాడికి దిగడం ఎమ్మెల్యే అహం కారానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.రఘు, జానీ, రాకెష్ రెడ్డి, రేచర్ల శేఖర్, బారిగారి రాజేందర్, సూర్య, జెర్రిపాటి చంద్రశేఖర్, సంతో ష్, గౌరవ్, బొట్కా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

---

జనసైనికుడి కుటుంబానికి అండగా

## జనసేన నాయకులు

**కళ్యాణదుర్గం, (జనస్వరం) :** నియోజకవర్గంలోని కంబదూరు మండలం కదిరి దేవర పల్లి గ్రామం జన సైనికుడు నవీన్ వాళ్ల తండ్రి పావగడ తాలూకా బుడ్డా రెడ్డి పల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రామ్మూర్తి మరణించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి రామ్మూర్తి కుటుంబానికి జనసేన పార్టీ తరఫున రామ్మూర్తి భార్యకు రూ.10,000లు ఆర్థిక సహకారం ఇచ్చారు. అలాగే కుటుంబానికి ఎల్లప్పుడు అండగా జనసేన ఉంటుంది అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంబదూరు మండలం అధ్యక్షులు చంద్రమౌళి, జిల్లా కార్యదర్శి లక్ష్మీనరసయ్య, సంయుక్త కార్యదర్శి బాల్యం రాజేష్, కదిరిదేవరపల్లి వెంకటేష్, కార్తీక్ కురుబ, హరిప్రసాద్, నరసింహమూర్తి, తిమ్మాపురం నరేష్, శ్రీనివాసులు, భరత్, నరసింహ మూర్తి, గంగరాజు, మణి కుమార్, రమేష్, గోవింద రాజులు, గొల్ల నాగభూషణ, సురేష్, మణికంఠ, శ్రీనాథ్, సాయితేజ జూల, ఈరన్న, నయన్ తేజ, రాంప్రసాద్, తదితర జనసైనికులు పాల్గొన్నారు.



# జీవో నెంబర్ 217కు వ్యతిరేకంగా మత్స్యకార జేపీసీ నిరసన సభ

- దాచుకుంది, దోచుకుంది, దౌర్జన్యం చేసింది చాలు అని ప్రజల్లోకి ఎమ్మెల్యేలను వెళ్లమంటున్న ఈ వర్క్ ఫ్రమ్ హోం సీఎం ప్రజల ఆగ్రహానికి గురి కావాల్సిందే
- మహిళలు ఆగ్రహానికి గురైన కావలిలో వైసీపీ ఎమ్మెల్యే పరిస్థితి దీనికి ఉదాహరణ
- ఎలక్షన్ ముందు ముద్దుల మీద ముద్దులు పెట్టిన సీఎం ఎన్నికల తర్వాత ఇప్పుడు గుద్దుల మీద గుద్దులు
- పన్నుల మీద పన్నులు వేసి ప్రజలపై భారం మోపుతుంది ఈ వైసిపి ప్రభుత్వం
- పాల్గొన్న జనసేన పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్




**నెల్లూరు, (జనస్వరం) :** గత నెలలో రెండు వారాల పాటు జనసేన పార్టీ మత్స్యకారుల అభ్యున్నతి కొరకు, జీవో 217 కి వ్యతిరేకంగా జనసేన జేపీసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌తో మేము కూడా గ్రామ గ్రామాలలో పాదయాత్ర చేసి మత్స్యకారుల ఇబ్బందులు తెలుసుకున్నాం. గత నెలలో నర్సాపురం మత్స్యకారుల అభ్యున్నతి సభలో అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వారికి అండగా నిలబడతానని మాటిచ్చారని గుర్తు చేసారు. మత్స్యకారుల అభ్యున్నతి కొరకు అన్ని పార్టీల కంటే ముందుగా గళం విప్పినది జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అని, మొదటగా పైలెట్ ప్రాజెక్టుగా మన నెల్లూరు జిల్లాలోనే ఈ జీవోను అమలు పరచాలని చూడటం దురదృష్టకరం అని, దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఈ జీవో అమలు పరచనివ్వమని తెలిపారు. మత్స్యకారుల ఉపాధిని, శ్రేయస్సును గాలి కొదిలి వారిని రోడ్లపై నిలబెట్టిందనీ, రానున్న ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు సరైన సమాధానం చెప్తారనీ, మత్స్యకారుల అభ్యున్నతికై జనసేన పార్టీ తరపున పోరాడుతామనీ తెలియజేసారు. ప్రతి పక్షంలో ఉన్నపుడు ప్రమాదానికి గురైన మత్స్యకారులకు ప్రభుత్వం ఇచ్చే భీమా మొత్తం రూ 5 లక్షలు సరిపోదు 10లక్షలు ఇవ్వాలని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి వారి ప్రభుత్వంలో దాదాపు 300మంది ప్రమాదానికి గురైతే 61 మందికే కేవలం 5లక్షలు ఇవ్వటం దారుణమని తెలిపారు. డీజిల్ రేట్లు పెరిగినా మత్స్యకారుల సబ్సిడీ పెంచకపోగా 3000లీటర్లకి ఇవ్వాల్సిన సబ్సిడి 300లీటర్లు మాత్రమే ఇస్తున్నారనీ తెలిపారు. మత్స్యకార గ్రామాలలో రోడ్లు, కాలుష్యం, తాగు నీటి కొరతతో ఇబ్బంది పడుతున్నారు. వచ్చే ఎన్నికలలో ప్రజా ప్రభుత్వం జనసేన పార్టీ స్థాపించబోతుందని తెలిపారు. మత్స్యకారులకు సంఘీబావం తెలుపుతూ జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గునుకుల కిషోర్, దుగ్గిసెట్టి సుజయ్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు, జనసైనికులు, మత్స్యకార నాయకులతో పాటు అన్ని పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

రానున్న రోజుల్లో పల్నాడు నుండి

# జనసేన పార్టీలోకి భారీగా చేరికలు

### గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు



**గుంటూరు, (జనస్వరం) :** రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అరాచక పాలనను అంతమొందించిడానికి జనసేన ఆవిర్భావ సభతో అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాంది పలికారని, రానున్న కాలంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాని చెప్పారు. దాచేపల్లి మండలం శ్రీనివాస పురం గ్రామం నుండి 25 మంది వైసీపీ, టీడీపీలను వీడి జిల్లా పార్టీ కార్యదర్శి అంబటి మల్లి, మండల పార్టీ అధ్యక్షులు దుర్గారావు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పల్నాడు ప్రాంతంలో జనసేన బలంగా ఉందని, మరింత బలంగా ప్రజల్లోకి పార్టీని తీసుకెళ్లాలన్నారు. వెనుకబడిన పల్నాడు అభివృద్ధి ఒక్క జనసేనతోనే సాధ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అడపా మాణిక్యాలరావు, జిల్లా కార్యదర్శి అంబటి మల్లి, దాచేపల్లి అధ్యక్షుడు మందపాటి దుర్గారావు, పిడుగురాళ్ల అధ్యక్షుడు కామిశెట్టి రమేష్, వేల్పుల చైతన్య, గురజాల నరసింహా రావు, శ్రీనివాసపురం కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయపాటి అరుణకు ఘన సత్కారం



**ఒంగోలు, (జనస్వరం) :** ఒంగోలు జనసేన పార్టీ వీర మహిళ అరుణ రాయపాటి రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా ఒంగోలులోని జనసేన పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్, అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్, ప్రకాశం జిల్లా జనసేన నాయకులు కందుకూరి బాబు, ఒంగోలు నగర అధ్యక్షులు మలగా రమేష్, ప్రకాశం జిల్లా జనసేన కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు దండే అనిల్, కందుకూరి వాసు, మని రాయ్స్, పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు మనోజ్ రాయల్స్, నరేంద్ర వేంప, గోవింద్ కోమలి, ఒంగోలు నగర సంయుక్త కార్యదర్శులు గంధం నరేష్, నజీర్, సుభాని, ఉష, ఆకుపాటి ఉష,37వ డివిజన్ అధ్యక్షులు నరహరి సాంబయ్య, 38వ డివిజన్ అధ్యక్షులు అలా నారాయణ, 25వ డివిజన్ అధ్యక్షులు పోకల నరేంద్ర, 28వ డివిజన్ కోట సుధీర్, 1వ డివిజన్ అధ్యక్షులు హర్ష వర్ధన్, 2వ డివిజన్ అధ్యక్షులు బ్రహ్మ నాయుడు, 29వ డివిజన్ అధ్యక్షులు దళ మహేష్, జనసేన నాయకులు అరవింద్ ముత్యాల, ఈదుపల్లి మని, నరేష్ చెన్ను, సాయి కుమార్, శాలు, పసుపులేటి శ్రీను, వినయ్ కొప్పోలు, గోపిశెట్టి వెంకటేష్, సాయి ఐనబత్తిన, చిన్న సాయి, వసంత్ నాయుడు, నవీన్ నాయుడు, కొల్లా సుధీర్, సునీల్ మరియు జనసేన సీనియర్ నాయకురాలు కోసూరి శిరీష, నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

# చెరుకు పంటను పరిశీలన



**ఆమదాలవలస, (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నియోజక వర్గం బూర్జ మండలం వావం పంచాయతీ ఉవ్వపేట గ్రామంలో వెంకటప్ప గణేష్, శ్యామ్ సుందర్ సాహు రైతులకు సంబంధించి సుమారు 3 ఎకరాల చెరుకు తోట, అర ఎకరం నిమ్మ తోటలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ విషయం తెలుసుకున్న ఆమదాలవలస నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు కార్యకర్తలతో కలిసి చెరుకు, నిమ్మ తోటలను పరిశీ లించి స్థానిక తహసీల్దార్‌కి తెలియపరిచి, ఆయా రైతులకు నష్టపరిహారం అం దేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూర్జ ఎంపీటీసీ విక్రమ్, జైరాం, సంగం నాయడు, మన్మధ, ఆసిరినాయుడు, ఢిల్లేశ్వరరావు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

శాఖలపై పట్టులేని మంత్రులకు

# జనసేన అధినేతను విమర్శించే స్థాయి లేదు



**అనంతపురం, (జనస్వరం) :** అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి మాట్లాడుతూ మొదటగా అనంతపురం జిల్లా నుంచి జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున జనసేన పార్టీ 9వ ఆవిర్భావ సభకు విచ్చేసి సభను దిగ్విజయం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తర్వాత ఆవిర్భావ సభలో జనసేన ఆధినేత మాట్లాడిన మాటలను వక్రీకరించిన వైసీపీ నాయకులకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కాట్ల కుక్కల్లా రోడ్లపైకి వచ్చి మొరగడం కాదని, వైసీపీ మంత్రులు మీరు ఏఏ శాఖలకు మంత్రులో మీకు తెలుసా? ఎప్పుడన్నా మీ శాఖలకు సంబంధించిన సమస్య వచ్చినప్పుడు బయటకొచ్చి మాట్లాడుతు న్నారా? జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యలు మీరు చేస్తున్న అవినీతి, అరాచకాలు, మదమెక్కి మీరు పరిపాలిస్తున్న తీరు విధి విధానాల గురించి మాట్లాడితే వాటికి సమాధానం చెప్పే శక్తి, దమ్ము ధైర్యం లేక అవా కులు చవాకులు పేలితే చూస్తూ ఊరుకోం అని హెచ్చరిస్తున్నామని, ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని మీరు మీ శాఖలకు సంబంధించిన ప్రజా సమస్యల పట్ల స్పందించి తక్షణమే పరిష్కరించండి. మీ బాధ్యతను గుర్తుకు తెచ్చుకొని ప్రవర్తించండి. మగతనం గురించి మాట్లాడే అంత మగాళ్ళా మీరు? అని ప్రశ్నించారు.

# సమస్యలు పరిష్కరించాలి

### ఎంపీడీఓకి వినతి పత్రం అందజేత



**రాయవరం, (జనస్వరం) :** రాయవరం మండల పరిషత్ సమావేశంలో చెల్లూరు గ్రామంలో ఉన్న కొన్ని సమస్యలు (విద్యుత్, అంగన్ వాడి కోడి గుడ్లు నాణ్యత పైన, పసలపూడి నుండి సూర్యారావు పేట ప్రధానమైన రహదారిని నిర్మించాలని) పై ఎంపీడీఓకి, సంబంధిత అధికారులకు చెల్లూరు జనసేనపార్టీ ఎంపీటీసీ గొల్లపల్లి అనురాధ వినతి పత్రాలు లిఖిత పూర్వకంగా సమర్పించి ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

# జనసేన నాయకులకు ఘన సత్కారం

**చంద్రగిరి, (జనస్వరం) :** ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనసేన పార్టీ 9వ ఆవిర్భావ సభా చలో గుంటూరు కార్యక్రమం చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ హరిప్రసాద్ తన అధ్యక్షతన చిత్తూరు జిల్లా అనుచర వర్గంతో విజయవంతంగా పూర్తి చేసిన తరుణంలో చంద్రగిరి నియోజకవర్గం చిత్తూరు జిల్లా కార్యదర్శులు దేవర మనోహర, ఎం.నాసీర్ ఆధ్వర్యంలో జిల్లా గౌరవ అధ్యక్షులు హరిప్రసాద్ కి, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అకేపాటి సుభాషిణిని సత్కరించారు. ఇలాగే ప్రతి కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గం జనసైనికులు పవన్ కళ్యాణ్‌కి అధ్యక్షుల వారికి తోడుగా ఉంటామని తెలియజేశారు.

# ఘనంగా పునీత్ రాజ్ కుమార్ జన్మదిన వేడుకలు



**కర్ణాటక, (జనస్వరం) :** అఖిల కర్ణాటక పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానుల సేవా సంఘం ఆధ్వర్యంలో పవర్ స్టార్ పునీత్ రాజ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు మురళి గౌడ, నవీన్, మధు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పునీత్ రాజ్ కుమార్ 45 ఉచిత పాఠశాలలను ఏర్పాటు చేసి 1800 మంది విద్యార్థులకు చదువు చెప్పించడం, 26 అనాథ ఆశ్రమాలు, 16 వృద్ధుల ఆశ్రమాలు, 19 గోశాలలు ఏర్పాటు చేయడం, ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని, అలాంటి గొప్ప వ్యక్తి జన్మదిన వేడుకలను అఖిల కర్ణాటక పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమానులు, పునీత్ రాజ్ కుమార్ అభిమానులు పాల్గొన్నారు.

# పాలన చేతకాక ప్రజలపై పన్నుల భారమా

### అనంతపురం నగర అధ్యక్షులు పొదలి బాబురావు



**అనంతపురం, (జనస్వరం) :** ప్రస్తుత పరిస్థితుల్లో గత రెండు సంవత్సరాల నుంచి కరోనా బారినపడి నగర ప్రజల ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుంటు పడిపోయిన ఈ సమయంలో అభివృద్ధి ఏమాత్రం చేయని ఈ వైసీపీ ప్రభుత్వం నగరంలోని ప్రజల ఆస్తిపన్నుపై ఉక్కుపాదం మోపడం ఏమాత్రం సమంజసం కాదని జనసేన నగర అధ్యక్షులు బాబురావు పేర్కొన్నారు. ప్రజా క్షేమాన్ని గాలికి వదిలి వారి రక్త మాంసాలను అమ్మి ఖజానాకు డబ్బులు నింపమని పదేపదే ప్రజలపై మునిసిపాలిటి అధికారులతో ఒత్తిడి తెస్తున్నారని విమర్శించారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈ నగరంలో ఇంటి పన్ను కట్టని పక్షంలో తాగునీటి కనెక్షన్లు కట్ చేస్తామని, ఇంటికి తాళం వేస్తామని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బెదిరింపులు చూస్తుంటే నిజంగానే రాష్ట్రంలో మహిషి పాలన జరుగుతుందనే విధంగా ఉందన్నారు. ఓవర్ బ్రిడ్జ్ వర్క్ వలన నగరానికి నడిబొడ్డున ఉన్న కమలానగర్, సుభాష్ రోడ్‌లోని వ్యాపార సంస్థలు పూర్తిగా చతికిలపడిన విషయం పాలకులకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ఇదే విధంగా ప్రజలపై ఒత్తిడి తెస్తే ప్రజల పక్షాన నిలబడి మునిసిపాలిటీ వ్యవస్థను ముట్టడి చేయాల్సి వస్తుందని జనసేన పార్టీ తరపున హెచ్చరిస్తున్నామని తెలిపారు.

# కైకలూరు నియోజకవర్గంలో ఆత్మీయ సమావేశం



**కైకలూరు, (జనస్వరం) :** నియోజకవర్గంలో నాలుగు మండలాల జనసేన పార్టీ నాయకులు ఆత్మీయ సమావేశం మండవల్లిలోని శుభమ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృష్ణ జిల్లా అధ్యక్షులు బండ్రేడి రామ్ కృష్ణ(రాము) ముఖ్య అతిధిగా హాజరయ్యారు. మండవల్లి సెంటర్‌లో నియోజకవర్గ జనసైనికులు, నాయకులు బండ్రేడి రామ్ కి ఘనంగా స్వాగతం పలికారు. తదనంతరం సెంటర్లో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి వంగవీటి మోహన రంగాకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండవల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని అధ్యక్షులు వారి చేతులు మీదగా ప్రారంభించారు. అనంతరం ఫంక్షన్ హాల్ కి చేరుకొని కైకలూరు నియోజకవర్గ నాయకులకు, జనసైనికులకు దిశానిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో బండ్రేడి రాము మాట్లడుతూ రాబోయే ఎన్నికల్లో కైకలూరు నియోజకవర్గ గడ్డపై జనసేన పార్టీ జండా ఎగర వేస్తామని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వర రావు, చౌదరి, రాష్ట్ర కార్యదర్శి లీలా కానక దుర్గా, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరిపురపు రాజబాబు, కార్యదర్శి బి.వి రావు, సంయుక్త కార్యదర్శి వేల్పూరి నానాజీ, జనసేన పార్టీ కృష్ణా జిల్లా కార్యవర్గం, ముదినేపల్లి మండల అధ్యక్షులు వీరంకి వేంకటేశ్వర రావు, మండవల్లి మండల అధ్యక్షురాలు బోయిన ప్రశాంతి, కైకలూరు మండల అధ్యక్షులు ముమ్మారెడ్డి నగమల్లేశ్వర రావు, కలిడింది మండల అధ్యక్షులు బెల్లంకొండ బాబు, నియోజకవర్గ నాయకులు నల్లగోపుల చలపతి, కొల్లి బాబీ, పోకల కృష్ణా, తోట లక్ష్మీ, మోటేపల్లి హనుమా ప్రసాద్, వగ్రే హనుమా, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలి

## జనసేన నాయకులు గంధంశెట్టి దినకర్ బాబు

**రైల్వేకోడూరు, (జనస్వరం) :** జంగారెడ్డిగూడెంలో నాటు సారా తాగి అకాల మరణం పొందిన కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సహాయం ప్రకటించాలని రైల్వే కోడూరు జనసేన పార్టీ నాయకులు గంధం శెట్టి దినకర్ బాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దినకర్ బాబు మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం నాటుసారా ఘటనపై తెలుగు దేశం రాజకీయం చేస్తే, వైసీపీ ప్రభుత్వం తెలుగుదేశంపై పెగాసన్ విషయంపైన రాజకీయాలు చేస్తున్నారన్నారని తెలిపారు. పాలన వదిలేసి రాజకీయాలు మాత్రం చేస్తున్న అధికార, ప్రతిపక్షాలు నిజమైన చిత్తశుద్ధి, ప్రజల కోసం పనిచేసే మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు సంధించిన ప్రశ్నలకు సరైన సమాధానాలు ప్రజాస్వామ్య పద్ధతిలో ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో దేవాలయాలపై, మహిళలపై, దళితులపై జరిగిన దాడులకు ప్రభుత్వం నుండి సమాధానం లేదన్నారు. ప్రభుత్వ తప్పిదాలను ఎండగట్టాల్సిన ప్రతిపక్షం అధికారం లేదని అసెంబ్లీ పైన అలిగి వెళ్లిపోవడం చేతకానితనం అన్నారు. ఇలాంటి నాయకులను ఎన్నుకొని ప్రజలు నిజంగా మోసపోయారు అన్నారు. వైసీపీ ప్రభుత్వానికి అప్పులు చేయడం తప్ప అభివృద్ధి తెలియదన్నారు. కొన్ని అభివృద్ధి కార్యక్రమాలలో ముఖ్యమంత్రి బటన్ నొక్కుతున్నారేగాని లబ్ధిదారులకు సరైన సమయంలో ఫలాలు అందడం లేదన్నారు. ప్రజలు ఓట్లు వేస్తే ప్రజల కొరకు పని చేయడం లేదన్నారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారు ప్రస్తుతం అధికార ప్రతిపక్షాలు అని విమర్శించారు. జంగారెడ్డి గూడెం నాటుసారా మృతులంతా నిరుపేద కుటుంబాలయిన కారణంగా ప్రభుత్వం తక్షణమే స్పందించి తక్షణ సహాయం ప్రకటించాలని కోరారు.




# పోతిన వెంకట మహేష్‌పై నిరాధారమైన వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం

**విజయవాడ, (జనస్వరం) :** 45వ డివిజన్ సితార సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో 44వ డివిజన్ అధ్యక్షులు మల్లెపు విజయలక్ష్మి మాట్లాడుతూ మైలవరపు దుర్గరావు ముందు ని చరిత్ర తెలుసుకో ఇష్టానుసారం మాట్లాడటం మానుకుంటే నీకే మంచిదని,సాయిరాం థియేటర్ దగ్గర భీమానాయక్ సినిమా టికెట్స్ ని బ్లాక్ లో అమ్ముకున్న నువ్వు, ని420 చరిత్ర ప్రతి ఒక్కరికి తెలుసుకొని నీకు అప్పు లు ఇచ్చిన వారి జాబితా, నువ్వు చీట్లు ఏగొట్టిన వారి జాబితా కూడా ఇస్తాంమని, నీకు డబ్బులు ఇచ్చిన వారిని తిరిగి ఇవ్వమని అడుగుతుంటే ఏదో ఒక పని చేయించుకోండి అని పదే పదే తిప్పుతూ మభ్యపెడుతూ మోసం చేస్తున్నా బాధితులు ఎక్కడికి వస్తున్నారు కూడా నీకు తెలియజేస్తామని.ముందు నువ్వు విఎంసి ఎస్టేట్ ఆఫీస్ కి పార్కింగ్ కాంట్రాక్ట్ మరియు కాంట్రాక్ట్ నిమిత్తం లక్షల రూపాయలు బకాయిలు ముందు చెల్లించమని, కేదారేశ్వర రావు పేట లోని రైతు బజార్ లో 17 షాపులు నువ్వు విద్యాధర రావు తో కలిసి అమ్ముకున్నది వాస్తవం కాదా? ఒక్కొక్క షాపు రెండు లక్షలు కమ్ముకొని 34 లక్షల రూపాయలు వసూలు చేసిన మాట నిజం కాదాని ? లేబర్ కాలనీ లోని వి ఎం సి కళ్యాణ మండపం నువ్వు సొంతంగా వాడుకుంటూ అద్దులు వసూలు చేసుకుంటూ కార్పొరేషన్ ఆదాయానికి గండి కొట్టడం నిజం కాదా అని, వైసిపి కార్పొరేటర్ భర్త పెద్ద బాబు మీ సొంత పార్టీ నేత ఆత్మహత్య చేసుకుంటానని ఆవేదన వ్యక్తపరిచారు కానీ ఒక్క వైసీపీ నాయకుడు కూడా అండగా నిలబడే లేదు కానీ జనసేన నాయకులు పోతిన మహేష్ పెద్ద బాబుకి అండగా నిలబడ్డారు. మానవత్వం తో ముందుకు వచ్చిన మహేష్‌పై మీలాంటి పనికిమాలిన మాటలు మాట్లాడుతూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే అందుకే కులాల ప్రస్తావన ఎత్తుకున్నారని మహేష్ అందరి వాడు అన్నారు అవాస్తవాలు అబద్ధాలు మాట్లాడితే తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. 40వ డివిజన్ అధ్యక్షులు ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ గయసుద్దీన్ మాట్లాడుతూ అసత్య ఆరోపణలు చేస్తున్న వైసిపి కార్పొరేటర్లు ముందు మీ బాగోతాలు మాయలు 420 వేషాలు పై ప్రజలకు సమాధానం చెప్పాలని, కార్పొరేషన్ ఆదాయానికి గండి కొడుతూ వ్యక్తిగత ఆర్థిక ప్రయోజనాలు పొందుతూ నగర అభివృద్ధి అడ్డుకుంటున్న రాక్షసులు మీరని, మీ బాగోతాలు అన్నీ బయటపెడతామని, కార్పొరేటర్ ఆంజనేయరెడ్డి ముందు నీ చరిత్ర తెలుసుకో మాస్టార్ ముసుగులో మాయ చేస్తున్నావని, విజేత పబ్లిక్ స్కూల్ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న మాట వాస్తవం కాదాఅని, స్కూల్ ముందు గాంధీ విగ్రహం పెట్టుకొని సెటిల్మెంట్లు చేస్తున్న ఆంజనేయరెడ్డి మాస్టారు ముసుగులో మోసాలు చేస్తున్నరని, డివిజన్లో ఇంటి నిర్మాణాల దగ్గర పాగా వేసి సాధారణమైన వారి దగ్గర లక్ష రూపాయలు కాస్త ధనికుల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న మాట వాస్తవం కాదా, మంచి విద్యాబుద్ధులు నేర్పించాల్సిన అధ్యాపకవృత్తిలో ఉన్న మీరు పిల్లలు మిమ్మల్ని చూసి ఎం నేర్చుకుంటారో సమాధానం చెప్పాలన్నారు.

# వైసిపి ప్రభుత్వం పతనం తథ్యం

**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ సుమారు అరులక్షలకు పైగా జనసైనికులు హాజరైన ఇప్పుడం జనసేన పార్టీ తొమ్మిదవ ఆవిర్భావ సభ విజయవంతంతో తాడేపల్లి ప్యాలెస్ లో వణుకు మొదలయ్యిందని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్ తనదైన శైలిలో వైసిపి నేతలపై విరుచుకుపడ్డారు. ఆద్యంతం నిద్రాహారాలు మాని పవన్ కళ్యాణ్ ప్రసంగం చూసిన వైసిపి మాంత్రులకు, ఎమ్మెల్యేలకు, ప్రధానంగా మంత్రి పేర్ని నానికి కృతజ్ఞతలు తెలిపారు. జనసేన పార్టీ పశ్చిమ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి వాళ్ళు గెలిచింది జగన్మోహన్ రెడ్డి బొమ్మ చూసి కాదని, షర్మిళ పాదయాత్ర, విజయమ్మ, బ్రదర్ అనిల్ కృషి చేస్తే గెలిచారని స్పష్టం చేశారు. వివేకానంద రెడ్డి హత్య చేసిన వాళ్ళకి దండం పెడతున్న వైసిపి నేతలకు, పాలన వదిలేసి ఇంట్లో పడుకున్న మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎంపీలకు ప్రత్యేక




నమస్కారాలు అంటూ తనదైన స్టైల్లో చమత్కరించారు. వైసిపి నేతలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే పవన్ కళ్యాణ్ సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేగాని నోటికొచ్చినట్లు మాట్లాడకూడదన్నారు. ప్రత్యేక హెూదా, విశాఖ ఉక్కు, విభజన హామీల్ని పవన్ కళ్యాణ్ ప్రశ్నిస్తే ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన మీరు ఇళ్లల్లో పడుకొని నిద్రపోతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక పనికి మాలిన మంత్రి వెల్లంపల్లి పవన్ కళ్యాణ్ కాళ్లు పట్టుకొని ఒక అవకాశం అంటూ బ్రతిమిలాడిన సందర్భాన్ని మర్చిపోకూడదన్నారు. రాష్ట్రంలో 150 దేవాలయాలపై దాడులు జరిగితే ఆయన ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రథాలను తగలబెట్టిన ఇంతవరకు ఏ ఒక్కరిని ఎందుకు అరెస్టు చేయలేదో చెప్పాలన్నారు. వైసిపి అంటే ఈస్ట్ ఇండియా కంపెనీ వ్యాపారం తప్ప ఏమీ చేయట్లేదన్నారు.వైసిపి ప్రభుత్వం పతనానికి నిన్నటి పవన్ కళ్యాణ్ సభ తో నాంది పలికిందన్నారు. తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ మహిళల పై దాడులు జరుగుతుంటే ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కడం తప్ప పరిపాలన చేత కావడం లేదని విమర్శించారు. మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఒక అసమర్థ మంత్రి అని,తమ అధినేత పై ఇష్టానుసారంగా మాట్లాడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఆయన మాటలు విన్న ప్రజలు చీదరించు కుంటున్నారన్నారు. వైసిపి నేతలు ఓటమి భయంతో ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారు. రాబోయే రోజులలో పవన్ కళ్యాణ్ అభివృద్ధి, మంచి సంక్షేమంతో పరిపాలన సాగిస్తారని తెలిపారు. ఆర్యవైశ్య ద్రోహిగా వెల్లంపల్లి శ్రీనివాస్ చరిత్రలో నిలుస్తారన్నారు.వ్యాపారం పేరుతో వ్యాపారులను మోసం చేస్తున్నాడని, అసెంబ్లీలోదివంగత నేత రోశయ్య సంతాప సభ పెట్టించలేని అసమర్థుడుగా ఆయన్ని అభివర్ణించారు. అనేక సందర్భాలలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ చిరంజీవి తన తండ్రి తరువాత తండ్రి లాంటివాడు అని చెప్పాడని గుర్తు చేశారు. కానీ మంత్రి నాని మాత్రం చిరంజీవిని గౌరవించడం లేదని అంటున్నారని ఇష్టాను సారంగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నానన్నారు. తండ్రి పేరు చెప్పుకుని కోట్లు దోచుకున్న చరిత్ర మీ నాయకుడిదని గుర్తు చేశారు. అటువంటి తండ్రి వైయస్ పేరును ఒక్క కొత్త పథకానికైనా ఎందుకు పెట్టలేదు అని ప్రశ్నించారు. నమ్మి ఓట్లేస్తే... ప్రజలను నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900

జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay

UPI id : janaswaram@ybl